తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
27-05-2026
బుధవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 111
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
www.siridaily.com
సిరి
People's Voice వార్తపత్రిక
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
epaper.siridaily.com
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575

# రాష్ట్ర కాంగ్రెస్‌లో సుపారీ స్టోరీస్!

రాజకీయాల్లో చర్చనీయాంశంగా రాష్ట్ర కాంగ్రెస్ ఇష్యూ

- నచ్చకపోతే వ్యతిరేక కథనాలే
- ఏదో విధంగా బద్నాం చేస్తూ
- స్పెషల్ బులిటెన్స్ ఇటీవల
- సీఎం అనుకూల మీడియాలో
- పీసీసీ చీఫ్ పై నెగెటివ్ కథనాలు
- ముఖ్యమంత్రి వర్గం హస్తం
- ఉందంటూ ప్రచారం
- సీఎం ఏకపక్ష నిర్ణయాలపై అధిష్టానానికి
- రిపోర్ట్ ఇచ్చినందుకేనా?
- ఇటీవల మళ్లీ కాంగ్రెస్ గెలిస్తే 'బీసీనే సీఎం' అంటూ మహేశ్ వ్యాఖ్యలు
- 2034 వరకు 'నేనే సీఎం..' అంటూ ఇటీవల రేవంత్ కామెంట్స్



**పొలిటికల్ బ్యూరో, సిరి న్యూస్**
తెలంగాణ కాంగ్రెస్‌లో ఇప్పుడు ఒక కొత్త సంస్కృతి తెరపైకి వచ్చింది. పార్టీలో ఎవరిపైన అయినా కక్ష తీర్చుకోవాలన్నా, లేదా వారి ప్రాధాన్యతను తగ్గించాలన్నా.. తమకు అనుకూలంగా ఉండే మీడియా సంస్థలకు 'పొలిటికల్ సుపారీ' ఇచ్చి వ్యతిరేక కథనాలు రాయించడం పరిపాటిగా మారింది. గతంలోనూ కొందరు కీలక మంత్రులపై ఇలాగే సొంత పార్టీ నేతలే వెనుక ఉండి పలు మీడియాల్లో నెగెటివ్ స్టోరీలు వండించారనే ప్రచారం గట్టిగా సాగింది. ఇప్పుడు ఏకంగా పార్టీని నడిపిస్తున్న పీసీసీ చీఫ్‌పైనే, సీఎం రేవంత్ రెడ్డికి అనుకూలమైన మీడియా సంస్థలో ఈ రేంజ్ లో నాన్ స్టాప్ అటాక్ జరగడం వెనుక సాక్షాత్తూ ముఖ్యమంత్రి ప్రమేయం

మిగతా 2వ పేజీలో..



## జనగణనలో అబద్ధాల సర్వే!

- ప్రజలు చెప్పింది వద్దు.. రికార్డుల్లో ఉన్నదే ముద్దు
- వివాదాస్పదంగా మారిన జనగణన ప్రక్రియ
- నిబంధనలు, శిక్షణ ఒకలా.. మౌఖిక ఆదేశాలు మరోలా..
- ప్రజలు ఇచ్చిన వాస్తవ సమాధానాలను పక్కకు
- అధికారుల మాట వినకుంటే ఎన్యుమరేటర్లపైనే చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్లకు వినతి పత్రాలు
- స్వచ్ఛగా ఇస్తేనే సర్వే చేస్తామని ఉపాధ్యాయుల అల్టిమేటం

3

## శంషాబాద్‌లో రూ.వెయ్యి కోట్ల భూ స్కాం

- 170 ఎకరాల ప్రభుత్వ భూమి పట్టా ఎలా అయ్యిందో..
- ఆర్డీవో, తహసీల్దార్ వేర్వేరు రిపోర్టులు ఇవ్వడం ఏమిటి?
- దీని వెనుక ప్రభుత్వ పెద్దలెవ బయటకు రావాలి
- బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్



2



## ఆసియా కప్ బాస్కెట్ బాల్ పోటీలో క్వార్టర్ ఫైనల్లో నెగ్గిన భారత్

- కెప్టెన్ విహారెడ్డి వీరవిహారం
- భారీ మార్జిన్ తో శ్రీలంకపై విక్టరీ

**తెలంగాణ బ్యూరో సిరి న్యూస్ మే26:**
శ్రీలంకలో జరుగుతున్న అండర్ 18 ఫిబా వుమెన్స్ ఆసియా కప్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో భారత్ శ్రీలంకపై భారీ మార్జిన్ తో విజయం సాధించింది.మంగళవారం క్వార్టర్ ఫైనల్లో భాగంగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్ 7444 పాయింట్లతో నెగ్గింది. అట మొదటి నుండి భారత ఆటగాళ్లు మంచి ప్రదర్శన ఇచ్చారు.ఆద్యంతం ఆసక్తిగా జరిగిన మ్యాచ్ లో భారత జట్టు కెప్టెన్ గా ఉన్న విహ రెడ్డి అద్భుత ప్రతిభ చూపింది. కెప్టెన్ విహ రెడ్డి నల్గొండ జిల్లా వాసి కావడం గమనార్హం.

## 2 నుండి ప్రగతి ప్రణాళిక ముగింపు వేడుకలు

- 12 వరకు నిర్వహించాలి
- సర్వేతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా
- సర్వే పూర్తయిన ఇళ్లకు స్టిక్కర్లు
- కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం

**హైదరాబాద్, మే 26, సిరి న్యూస్:**
రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం కావడంతో దాని ముగింపు వేడుకలను జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించాలని కేబినెట్ సబ్ కమిటి అధికారులను ఆదేశించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన కమిటి సమావేశం సచివాలయంలో మంగళవారం

మిగతా 2వ పేజీలో..



## అజ్ఞాతంలో మరో 47మంది మావోయిస్టులు

- గణపతి తదితరులు కూడా వెంటనే లొంగిపోవాలి: డీజీపీ ఆనంద్



3



## హైదరాబాద్‌కు మరో కొత్త జీసీసీ

- ప్రభుత్వంతో ఎంవోయు చేసుకున్న రీజెనరాన్

3

## ఇంటర్ సిలబస్‌లో భారీ మార్పులు

- కొత్త టెక్స్ట్ బుక్స్‌తో డిజిటల్ లెర్నింగ్
- సైన్స్ సబ్జెక్టుల్లో ఏఐ పాఠాలు, ఇంటర్నల్ మార్కులు
- ఆర్ట్స్, కామర్స్‌లో విశ్లేషణాత్మక విధానం
- జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు అనుగుణంగా సిలబస్

3



## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుపై కీలక చర్చ


2

- రక్షణ శాఖ మంత్రిని కలిసిన కిషన్ రెడ్డి
- ఆదిలాబాద్ విమానాశ్రయ అభివృద్ధిపై చర్చ
- అమలు కార్యాచరణపై సమీక్ష



2

## పేదలపై దుర్మార్గంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం: కవిత



2

## లంచం రూ. 30 లక్షలు.. అడ్వాన్స్ రూ.2 లక్షలు!

- ఏసీబీకి పట్టుబడ్డ మండల తహశీల్దార్ సుచరిత
- రెండేళ్లక్రితం ఒకరు.. ప్రస్తుతం మరొకరు

## కోకాపేట చెరువులో ఆక్రమణల తొలగింపు

- హైడ్రా భారీ ఆపరేషన్
- ఇరవై రెండు ఎకరాల ఆక్రమణల గుర్తింపు
- ఖైతలాపూర్‌లో రహదారి ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్, మే 26 , సిరి న్యూస్**
రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట గ్రామంలోని కొత్త చెరువుపై జరిగిన భారీ ఆక్రమణలను హైడ్రా అధికారులు మంగళవారం తొలగించారు. చెరువుల పరిరక్షణలో భాగంగా చేపట్టిన ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో చెరువు ఎఫ్‌టీఎల్

మిగతా 2వ పేజీలో..



## మిథిలా నగర్‌లో సఖీ కేంద్రం ప్రారంభం

- వర్కింగ్ వుమెన్ హాస్టల్ ప్రారంభోత్సవం
- మహిళల భద్రతకు ప్రభుత్వ ప్రాధాన్యం
- పాల్గొన్న మంత్రి సీతక్క, ప్రజాప్రతినిధుల



**హైదరాబాద్, మే 26 సిరి న్యూస్:**
హైదరాబాద్‌లోని మిథిలా నగర్‌లో తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన సఖీ కేంద్రం, వర్కింగ్ వుమెన్ హాస్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మహిళల భద్రత, సాధికారత, ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా

మిగతా 2వ పేజీలో..

## 2 నుండి 'ప్రగతి ప్రణాళిక' ముగింపు వేడుకలు

మొదటిపేజీ తరువాయి

జరిగింది. ఈ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

**12 రోజులపాటు విభిన్న కార్యక్రమాలు**

గ్రామ సభ, మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిల్లో ఇప్పటివరకు నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల ప్రగతిని సమీక్షించిన కేబినెట్ సబ్ కమిటీ రాబోయే రోజుల్లో ప్రజా భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జూన్ 2 నుండి 12 వరకు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా 'పర్యావరణ వారోత్సవం', రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, మహిళాశిశు రక్షణ, గృహ నిర్మాణం, పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, పునర్వినియోగ శక్తి (గ్రీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు.

**ప్రతి కుటుంబానికి 'ఇందిరమ్మ బీమా' రక్షణ**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై కేబినెట్ సబ్ కమిటి సుదీర్ఘంగా చర్చించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా సమగ్ర గృహస్థాయి డేటా సేకరణ జరపాలి. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే వారి కోసం ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంపులు) ఏర్పాటు చేయాలి. పథకం ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన లోగోను రూపకల్పన చేయనున్నారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికీ ఈ లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించనున్నారు. ఈమేరకు అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీజీపీ సి.వి.ఆనంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజు, నవీన్ మిత్తల్, వాణి ప్రసాద్, దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్ కుమార్ సుల్తానీయా, గౌరవ్ ఉప్పల్, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## కోకాపేట చెరువులో ఆక్రమణల తొలగింపు

మొదటిపేజీ తరువాయి

పరిధిలో జరిగిన ఆక్రమణలను గుర్తించి కూల్చివేశారు. స్థానికుల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో సంబంధిత శాఖల అధికారులతో కలిసి హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపట్టింది. అధికారుల వివరాల ప్రకారం కోకాపేట కొత్త చెరువు మొత్తం ఎఫ్‌టీఎల్ పరిధి డెబ్బై రెండు ఎకరాలు కాగా అందులో దాదాపు ఇరవై రెండు ఎకరాల మేర ఆక్రమణలు జరిగినట్లు గుర్తించారు. కొన్ని నిర్మాణ సంస్థలు చెరువు భూమిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కబ్జా చేసినట్లు తేలింది. గోల్డ్ ఫిష్ విల్లాస్ పేరిట సుమారు ఒకటి పాయింట్ రెండు ఎకరాల మేర ప్లే ఏరియాలు, పార్కులు నిర్మించినట్లు అధికారులు గుర్తించారు.

ఫిర్యాదుల ఆధారంగా పూర్తి స్థాయి పరిశీలన అనంతరం మంగళవారం హైడ్రా బృందాలు రంగంలోకి దిగాయి. చెరువు పరిధిలో ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌లు, రేకులతో నిర్మించిన తాత్కాలిక ప్రహరీలను తొలగించారు. చెరువు అసలు హద్దులను నిర్ధారిస్తూ అధికారులు మళ్లీ ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులు చేపట్టారు. చెరువులను కాపాడేందుకు ఇటువంటి చర్యలు కొనసాగుతాయని హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. ఇక కూకట్‌పల్లి మండలం ఖైతలాపూర్ ప్రాంతంలో కూడా హైడ్రా మరో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించింది. జ్యువల్ హైట్స్ గేటెడ్ కమ్యూనిటీ ముందు సుమారు వెయ్యి ఏడు వందల గజాల మేర రహదారిని ఆక్రమించినట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించిన హైడ్రా ఆక్రమణలు జరిగినట్లు నిర్ధారించింది.

దీంతో మంగళవారం ఉదయం అధికారులు చర్యలు చేపట్టి ఆక్రమణలను తొలగించారు. నిర్మాణ సంస్థకు చెందిన కార్యాలయ గదితో పాటు వెనుక భాగంలో నిర్మించిన పశువుల షెడ్లను కూడా కూల్చివేశారు. ముందుగానే నోటీసులు ఇచ్చి తగిన సమయం కల్పించిన తర్వాతే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజా భూములు, చెరువులు, రహదారుల ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హైడ్రా అధికారులు హెచ్చరించారు. చెరువుల పరిరక్షణతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలిగించే అక్రమ నిర్మాణాలపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. స్థానికులు హైడ్రా చర్యలను స్వాగతిస్తూ చెరువులను కాపాడినందుకు అధికారులకు అభినందనలు తెలిపారు.

## మిథిలా నగర్‌లో సఖీ కేంద్రం ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ప్రశంసించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉద్యోగాలు, విద్య కోసం నగరాలకు వచ్చే మహిళలకు వర్కింగ్ వుమెన్ హాస్టళ్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళలు భయాందోళనలు లేకుండా తమ లక్ష్యాలను సాధించేందుకు ఇటువంటి సదుపాయాలు అవసరమని వివరించారు.

సఖీ కేంద్రాలు మహిళలకు అండగా నిలిచే ముఖ్యమైన వేదికలని నాయకులు పేర్కొన్నారు. మహిళలపై వేధింపులు, హింస వంటి సమస్యల సమయంలో సఖీ కేంద్రాలు మానసిక, చట్టపరమైన సహాయం అందిస్తాయని తెలిపారు. బాధిత మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. వర్కింగ్ వుమెన్ హాస్టళ్ల ద్వారా ఉద్యోగినులకు సురక్షిత వసతి కల్పించడమే కాకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఇటువంటి ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.



మహిళల సాధికారత కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని నాయకులు వివరించారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడేలా ప్రత్యేక పథకాలు తీసుకొస్తున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. సఖీ కేంద్రం, వర్కింగ్ వుమెన్ హాస్టల్ ద్వారా మహిళలకు మరింత భద్రత, సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రాష్ట్ర కాంగ్రెస్‌లో 'సుపారీ' స్టోరీస్!

మొదటిపేజీ తరువాయి

ఉందంటూ సోషల్ మీడియాలో సైతం వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ప్రభుత్వానికి, పార్టీకి మధ్య సమన్వయం పూర్తిగా దెబ్బతిని, సొంత పార్టీ బాస్‌నే బలిపశువును చేస్తున్న ఈ అంతర్గత కుమ్ములాటలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఏ తీరానికి చేరుస్తాయోనని రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది.

**రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో కలవరం**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పతాక స్థాయికి చేరుకున్నాయి. ఇప్పటి వరకు తెరవెనుక సాగిన గ్రూపు రాజకీయాలు, ఈర్ష్యాద్వేషాలు.. ఇప్పుడు ఏకంగా మీడియా సాక్షిగా రచ్చకెక్కాయి. రేవంత్ కు అనుకూలంగా వ్యవహరించే ఒక బడా తెలుగు శాటిలైట్ న్యూస్ ఛానెల్‌లో.. ఇటీవల తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు వ్యతిరేకంగా వరుసగా నెగెటివ్ కథనాలు రావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం రేపుతోంది. ఈ కథనాలు గాంధీ భవన్ వర్గాలతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతల్లో తీవ్ర దుమారం రేగుతోంది. పీసీసీ చీఫ్‌ను ఇలా సొంత మీడియాలోనే టార్గెట్ చేయడం వెనుక ఒక పెద్ద పొలిటికల్ ప్లాన్ ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అసలు స్కెచ్ ఎవరిది?**

ఇటీవల ఆ ఛానెల్‌లో మహేష్ కుమార్ గౌడ్‌ను పొలిటికల్‌గా కోలుకోకుండా దెబ్బతీసేలా వరుస కథనాలను వండి వార్చారు. 'డిజాస్టర్ టీపీసీసీ ప్రెసిడెంట్', 'ఏఐసీసీ విశ్వాసం పూర్తిగా కోల్పోయిన అధ్యక్షుడు', 'క్యాడర్‌ను కన్నెత్తి చూడని పీఠాధిపతి', 'సారు కోసం ఇంద్రభవనం.. అధ్వానంగా గాంధీ భవన్' అంటూ నాన్ స్టాప్ గా కథనాలు రావడంతో రాష్ట్ర కాంగ్రెస్లో ఒక్కసారిగా అలజడి రేగింది. కాగా, మహేష్ కుమార్ గౌడ్ కంటే ముందు రేవంత్ రెడ్డి, అంతకుముందు ఉత్తమ్ కుమార్ రెడ్డి లాంటి సీనియర్లు టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్నప్పుడూ గాంధీ భవన్ పరిస్థితి ఇప్పుడున్నట్టే ఉందని, కానీ ఇప్పుడు కావాలనే వీటన్నింటినీ మహేష్ కుమార్ ఖాతాలోనే వేస్తూ ఆయన్ను అసమర్థుడిగా చిత్రీకరించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

**అధిష్ఠానానికి మహేష్ 'రిపోర్ట్'..**

తెలంగాణ కాంగ్రెస్‌లో ఈ స్థాయి మీడియా వార్ నడవడానికి ఇటీవల ఢిల్లీ అధిష్ఠానానికి అందిన ఒక రహస్య నివేదిక కూడా కారణమనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ హైకమాండ్ పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ద్వారా ప్రత్యేక నివేదిక కోరినట్టు సమాచారం. ఈ మేరకు ఆయన రాష్ట్రంలో పార్టీ స్థితిగతులు, క్యాడర్ అసంతృప్తిపై ఢిల్లీ పెద్దలకు ఒక సమగ్ర నివేదిక సమర్పించినట్లు తెలుస్తోంది. అయితే, ఈ నివేదిక పూర్తిగా ప్రభుత్వ ఏకపక్ష వైఖరికి వ్యతిరేకంగా ఉందని, రేవంత్ సర్కార్ అనుసరిస్తున్న పలు వివాదాస్పద విధానాలను, లోపాలను ఆయన నివేదికలో కూలంకషంగా వివరించారని గట్టిగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపిన కేంద్ర మంత్రి కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన 'పోక్సో' కేసు వ్యవహారంలో.. నిందితుడి అరెస్టు జాప్యంపై, ఆ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు, దానివల్ల పార్టీకి జరిగిన రాజకీయ నష్టంపై పీసీసీ చీఫ్ హైకమాండ్‌కు పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదిక ఇచ్చారని కాంగ్రెస్ వర్గాలు అంతర్గతంగా చర్చించుకుంటున్నాయి. ఈ రిపోర్ట్ వ్యవహారం రేవంత్ రెడ్డి క్యాంప్‌కు తీవ్ర ఆగ్రహం తెప్పించిందని, అందుకే పీసీసీ చీఫ్‌ను దెబ్బతీయడానికి అనుకూల మీడియాను అస్త్రంగా వాడుకున్నారనే పొలిటికల్ విశ్లేషణలు ఇప్పుడు గాంధీ భవన్‌ను కుదిపేస్తున్నాయి.

**'బీసీ సీఎం' వ్యాఖ్యలు కూడా కారణమా?**

ఇదిలావుండగా, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌పై ఈ స్థాయిలో సొంత అనుకూల మీడియాలో వ్యతిరేక కథనాలు రావడానికి ఆయన ఇటీవల చేసిన 'బీసీ ముఖ్యమంత్రి' కామెంట్సే ప్రధాన కారణమంటూ గాంధీ భవన్ వర్గాల్లో సరికొత్త చర్చ తెరపైకి వచ్చింది. ఇటీవల సమావేశాల్లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 'రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే.. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నుంచే ఒక బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని, అది కేవలం కాంగ్రెస్ వల్లే సాధ్యం' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డి క్యాంప్‌కు అస్సలు రుచించలేదనే ప్రచారం సాగుతోంది. ఈ బీసీ సీఎం కామెంట్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి గ్రాఫ్‌ను తగ్గించేందుకు, భవిష్యత్తు నాయకత్వంపై కొత్త చర్చను లేపేందుకు మహేష్ కుమార్ గౌడ్ ప్రయత్నిస్తున్నారనే నెపంతోనే.. రేవంత్ అనుకూల బడా మీడియాను రంగంలోకి దించి ఈ రేంజ్‌లో 'సుపారీ' కథనాలతో కౌంటర్ అటాక్ చేయించారనే విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.

**2034 కామెంట్లపై సీనియర్ల ఆగ్రహం**

ఈ మీడియా వార్త వెనుక కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నేతల మధ్య ఉన్న తీవ్ర అసంతృప్తి, అంతర్గత యుద్ధం స్పష్టంగా బయటపడుతోంది. ఇటీవల ఒక బహిరంగ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'రాబోయే 2034 వరకు తెలంగాణలో తానే సీఎంగా ఉంటానని, ఆ తర్వాతే దేశ రాజకీయాల్లోకి వెళ్తాను' అని చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లోని కీలక మంత్రులకు, సీనియర్ లీడర్లకు అస్సలు నచ్చలేదు. పార్టీలో తమతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా, సమాచారం ఇవ్వకుండా సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి ఏకపక్ష ప్రకటనలు చేయడం, సీనియర్లను కరివేపాకులా తీసిపారేయడంపై గాంధీ భవన్ పెద్దలు తమ అత్యంత సన్నిహితుల వద్ద తీవ్ర ఆక్రోశాన్ని, అసహనాన్ని వెళ్లగక్కుతున్నారు. కాగా, బీసీ రాగం ఎత్తుకుంటున్న మహేశ్ కుమార్ గౌడ్ సైతం రేవంత్ మాటలపై అసంతృప్తిగా ఉన్నారని, ఈ విషయం తెలియడంతోనే రేవంత్ వర్గం టార్గెట్ చేసిందనే చర్చ కూడా జరుగుతోంది.

**వరుస ఎన్నికల్లో విజయాలు అందించినా..**

మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టి దాదాపు 20 నెలలు దాటుతోంది. ఈ 20 నెలల కాలంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అనేక ఎన్నికల్లో తిరుగులేని విజయాలను సొంతం చేసుకుంది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఏకంగా 50 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుని పల్లెల్లో జెండా ఎగరేసింది. నిజామాబాద్ జిల్లాలో ఏకంగా 5 మున్సిపాలిటీలను క్లీన్ స్వీప్ చేయడంతో పాటు, అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేర్చింది. ఇంతలా క్షేత్రస్థాయిలో పార్టీ ప్రాబల్యాన్ని పెంచుతూ, క్యాడర్‌లో జోష్ నింపుతున్న విజయవంతమైన అధ్యక్షుడిని 'విఫలమయ్యారు' అంటూ మీడియా వేదికగా టార్గెట్ చేయడం వెనుక.. పార్టీలో ఆయన గ్రాఫ్ ఎక్కడ పెరిగిపోతుందోననే భయమే కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుపై కీలక చర్చ

న్యూఢిల్లీ, మే 26, సిరి న్యూస్

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఆదిలాబాద్ విమానాశ్రయ నిర్మాణంపై కేంద్ర స్థాయిలో కీలక చర్చ జరిగింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టుపై సమీక్షించారు. ఈ భేటీలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు కూడా పాల్గొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రతిపాదిత విమానాశ్రయ నిర్మాణం, అభివృద్ధి, అమలు కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు, కేంద్ర అనుమతులు, భూసేకరణ అంశాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు ఉత్తర తెలంగాణ అభివృద్ధికి కీలకమవుతుందని నేతలు అభిప్రాయపడ్డారు. ఆదిలాబాద్ ప్రాంతానికి విమాన సౌకర్యం కల్పించాలనే డిమాండ్ చాలా కాలంగా కొనసాగుతోంది. విమానాశ్రయం ఏర్పాటుతో పారిశ్రామిక, వ్యాపార, పర్యాటక రంగాలకు కొత్త అవకాశాలు లభిస్తాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అటవీ, ఖనిజ సంపద కలిగిన ఆదిలాబాద్ జిల్లాకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు అమలుకు సంబంధించి కేంద్ర రక్షణ శాఖ అనుమతులు కీలకంగా మారనున్నాయి. భూభాగ వినియోగం, భద్రతా అంశాలు, సాంకేతిక అనుమతులపై రక్షణ శాఖతో సమన్వయం కొనసాగుతున్నట్లు సమాచారం. త్వరలోనే ప్రాజెక్టుకు సంబంధించి తదుపరి చర్యలు వేగవంతం చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి కొత్త దారులు తెరుచుకుంటాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయం ఏర్పాటుపై జరిగిన ఈ సమావేశం జిల్లాలో రాజకీయ, ప్రజా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రాజెక్టు త్వరగా అమలు కావాలని స్థానిక ప్రజలు కోరుతున్నా

## పేదలపై దుర్మార్గంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం: కవిత

హైదరాబాద్, మే26, సిరి న్యూస్:

సీఎం రేవంత్ రెడ్డి కర్కోటక ముఖ్యమంత్రిలా వ్యవహరిస్తున్నారని టీఆర్‌ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేత బాధితులు, ట్రిపుల్ ఆర్ నిర్వాసితులు, పరిగి కడ్లాపూర్ ఇండస్ట్రియల్ పార్క్ బాధితులతో కలిసి గవర్నర్ శివప్రతాప్ శుక్లాను మంగళవారం లోక్ భవన్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేతలు, ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పులు, భూసేకరణ అంశాలపై గవర్నర్‌కు వివరించినట్లు కవిత తెలిపారు. సంబంధిత అంశాలపై నివేదికలు తెప్పించి న్యాయం చేస్తామని గవర్నర్ హామీ ఇచ్చారని చెప్పారు.

రూ.100 చీర ఇచ్చి మహిళలను కోటీశ్వరులను చేశామంటూ సీఎం అబద్ధాలు చెబుతున్నారని కవిత విమర్శించారు. రైతుల ధాన్యం కొనుగోళ్లలో కూడా ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్ష ఎకరాల భూమి దోపిడీకి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. బాధితులకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## లంచం రూ. 30 లక్షలు.. అడ్వాన్స్ రూ.2 లక్షలు!

- **అవినీతికి అడ్డగా శామీర్ పేట తహశీల్దార్ ఆఫీస్**
- **వరుసగా పట్టుబడుతున్న తహసీల్దార్లు**

తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:

అవినీతి అధికారులు వరుసగా పట్టుబడుతున్నా అవినీతి పరుల్లో ఏ మాత్రం మార్పు రావడం లేదు.రోజు ఎక్కడో ఒక చోట అధికారులు లంచం తీసుకోవడం అవినీతి శాఖ అధికారులకు పట్టుబడటం నిత్య కృత్యంగా మారింది. తాజాగా మంగళవారం మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండల తహశీల్ధార్ సుచరిత మండల పరిధిలోని అలియాబాద్ లో 30 ఎకరాల భూమి మార్పు కొరకు 30 లక్షల డిమాండ్ చేసిందట. దింతో బాధితులు అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించగా ఒక పథకం ప్రకారం శామీర్ పేట తహశీల్ధార్ కార్యాలయంలో తహసీల్దార్ డ్రైవర్ ద్వారా రూ.2 లక్షలు తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.రంగారెడ్డి ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ నేతృత్వంలో చేపట్టిన ఈ తనిఖీల్లో, కార్యాలయంలోని కీలక పత్రాలు, భూ అనుమతులకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. ఈ కేసులో ఎమ్మార్వో సుచరితతో పాటు మరో అధికారి కీసర రాజేష్ తో పాటు పలువురు సిబ్బందిని విచారిస్తున్నట్లు డీఎస్పీ ఆనంద్ కుమార్ మీడియా సమావేశంలో తెలిపారు. గతంలో కూడా ఇదే కార్యాలయంలో అవినీతి చోటుచేసుకుంది. 2024లో, అప్పటి ఎమ్మార్వో సత్యనారాయణ రూ.2 లక్షల లంచం కేసులో డ్రైవర్‌తో కలిసి ఏసీబీకి చిక్కారు. తాజాగా మరోసారి అదే కార్యాలయంలో ఏసీబీ దాడులు జరగడం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# శంషాబాద్‌లో రూ.వెయ్యి కోట్ల భూ స్కాం

హైదరాబాద్, మే 26, సిరి న్యూస్:

ధాన్యం కొనుగోలు చేతగాదు.. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాదు..కానీ ప్రభుత్వ భూములను అందినకాడికి కొల్లగొడుతున్నారంటూ కాంగ్రెస్ పాలకులపై అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ రూ.వెయ్యి కోట్ల స్కాంను ఆధారాలతో బయటపెడుతున్నామని, 'సిట్' లేదా సిఐడీ విచారణ జరిపి ప్రభుత్వ భూములను కాపాడాలని, ఇందులో ఉన్న పెద్దలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శంషాబాద్ మండలం పెద్ద షాపూర్‌లో 173 నుంచి 183 మధ్య ఉన్న భూమిలో 170 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే కుట్ర జరిగిందని ఆరోపించారు. ఆ భూమి ప్రభుత్వ భూమి అని, ఆక్రమణకు గురికాకుండా ఉండాలని ఆర్డీవో తహసీల్దార్‌కు చెప్పారని, అంతేకాక ప్రొహిబిటరీ లిస్టు 22ఏలో పెట్టాలని ఆదేశించారని తెలిపారు. ఇదే విషయం జనవరి 30నాడు హైకోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో పొందుపరిచారని, ఇది ప్రభుత్వ భూమి అని ఫిబవరి 24నాడు తహసీల్దార్ తేల్చారని ఆయన చెప్పారు. నాలుగు రోజుల తర్వాత ఫిబ్రవరి 28న ఈ భూమి ప్రైవేటు వ్యక్తులకు చెందుతుందని తహసీల్దార్ ఆర్డర్ పాస్ చేసిందంటూ నాలుగు రోజుల్లో ప్రభుత్వ భూమి ప్రైవేటు భూమి ఎలా అయ్యింది అని ప్రశ్నించారు. అంతేకాక ఈ భూమిని భూభారతి ఆన్‌లైన్‌లో కూడా పెట్టండి అన్నరు.. ఆర్డీవో, తహసీల్దార్‌లు ఇద్దరూ భిన్నంగా వ్యవహరిస్తే జీపీ రెవెన్యూ హైకోర్టుకు ఎలా ఇచ్చారు అని ప్రశ్నించారు. ఏ ఆర్డర్ అయినా కలెక్టర్ అప్రూవల్‌తో హైకోర్టుకు వెళ్లాల్సి ఉండగా కలెక్టర్ ఎలా అప్రూవల్ చేశారని నిలదీశారు. అడ్వకేట్ జనరల్ ఏరకంగా అప్రూవల్ చేశారన్నారు. ఇంత పెద్ద స్కాం జరిగితే అధికారులపై చర్యలు తీసుకోవడం లేదు.. పత్రికల్లో వస్తే ఈ కేసులో ఎమ్మార్వోను కలెక్టరేట్‌కు బదిలీ చేసి ఊరుకున్నరని ఆయన విమర్శించారు. ఏసీబీ అధికారులు దాడికి వెళ్లగా ప్రభుత్వ పెద్దలు ఏం చెప్పారో కానీ ఏసీబీ వాపస్ వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి అతి సన్నిహితుడు ఇందులో ఉన్నడు కాబట్టే ఏసీబీ వెనక్కి వచ్చిందని, ఒత్తిడి కారణంగానే ఎమ్మార్వోను బదిలీ చేశారని ఆరోపించారు. ఎమ్మార్వోను కాపాడటంలో ఉన్న పెద్దలు ఎవరో బయటకు రావాలన్నారు. భూ భారతిలో భూమి చేరాలంటే దరఖాస్తు పెట్టాలి.. ఆర్డీవో దాన్ని అప్రూవ్ చేయాలని భూభారతి చట్టం చెబుతుండగా ఎమ్మార్వో భూ భారతిలో పెట్టాలని చెప్పగానే అది అందులో ఎంట్రీ అయిపోయింది అని చెప్పారు. 170 ఎకరాలు ప్రభుత్వ భూమి పట్టా అని ఎలా ఎంట్రీ వేశారు.. పత్రికల్లో రాగానే ఎమ్మార్వోను బదిలీ చేసి భూమి మ్యుటేషన్ చేసుకున్నరు.. ఎందుకు భూమిని వెనక్కి తీసుకోరు.. ఎందుకు నిషేధిత జాబితాలో పెట్టరు అని ప్రభుత్వాన్ని హరీష్‌రావు ప్రశ్నించారు. మొత్తంగా పట్టా భూమిగా మార్చుకొని 170 ఎకరాలు ఎక్కించారన్నారు. దీని వెనుక కలెక్టర్ ఉన్నడా, ప్రభుత్వ పెద్దలు ఉన్నరా.. రాత్రికి రాత్రి ఎట్లా ప్రైవేటు భూమి అయ్యింది అని ప్రశ్నిస్తూ ఎమ్మార్వో, ఆర్డీవోను సస్పెండ్ చేయాలని, సర్వీస్ నుంచి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఆర్డర్ మీద అప్పీల్‌కు వెళ్లాలని, ఆ భూమిని తిరిగి నిషేధిత జాబితో పెట్టాలని కోరారు. మీది నిజంగా ప్రజాపాలన అయితే, ఈ భూ కుంభకోణంలో భాగస్వామ్యం లేకపోతే, తప్పు చేయకపోతే తహసీల్దార్‌ను వెంటనే డిస్మిస్ చేయండి, ప్రభుత్వ భూమిని కాపాడండి అని మరోసారి డిమాండ్ చేశారు.

**ఆర్టీసీ డ్రైవర్‌పై వేటు తగదు**

జగిత్యాలలో ఆర్టీసీ డ్రైవర్‌పై సస్పెన్షన్ వేటు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయన డ్రైవర్ కావచ్చు.. ఒక వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన బిడ్డ.. రైతుల కష్టాలు చూడలేక ఒక మాట మాట్లాడిండు.. డ్రైవర్ అశోక్ ధాన్యం కొనుగోలు చేయాలని మాట్లాడితే తప్పు ఎలా అవుతుంది అని హరీష్‌రావు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే స్వేచ్ఛ ఉంటుంది. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తారా అని అడిగారు. ప్రశ్నించే హక్కు ఆరో గ్యారెంటీ అన్న మీకు ఇంత నియంతృత్వ వైఖరి ఎందుకు అని ప్రశ్నించారు. సస్పెన్షన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌కు అండగా బీఆరఎస్ ఉంటుందని, న్యాయపోరాటం, ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని స్పష్టం చేస్తున్నామన్నారు.

# జనగణనలో అబద్ధాల సర్వే!

- ప్రజలు చెప్పింది వద్దు.. రికార్డుల్లో ఉన్నదే ముద్దు
- వివాదాస్పదంగా మారిన జనగణన ప్రక్రియ
- క్షేత్రస్థాయిలో లేకున్నా.. రికార్డుల ప్రకారమే ఉన్నట్టు రాయాలని హుకుం
- నిబంధనలు, శిక్షణ ఒకలా.. మౌఖిక ఆదేశాలు మరోలా..
- ప్రజలు ఇచ్చిన వాస్తవ సమాధానాలను పక్కకు
- కట్టని మరుగుదొడ్లు, లేని మురికి కాలువలను సైతం ఉన్నట్టు చూపాలని ఒత్తిడి
- అధికారుల మాట వినకుంటే ఎన్యుమరేటర్లపైనే చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్లకు వినతి పత్రాలు
- స్వేచ్ఛగా ఇస్తేనే సర్వే చేస్తామని ఉపాధ్యాయుల అల్టిమేటం

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన జనగణన కార్యక్రమానికి కొత్త చిక్కు వచ్చి పడింది. క్షేత్రస్థాయిలో ప్రజలు ఇచ్చిన అసలు సమాధానాన్ని కాకుండా.. అధికారులు చెప్పిన అవాస్తవాలను, లేని సౌకర్యాలను రికార్డుల్లో నమోదు చేయాలని మౌఖిక ఆదేశాలు రావడం ఇప్పుడు ఉపాధ్యాయులకు పెద్ద సంకటంగా పరిణమించింది. జనగణన ఎలా చేయాలన్న నిబంధనలు, అందుకు సంబంధించి మొదట్లో ఇచ్చిన శిక్షణ ఒకలా ఉంటే.. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో అధికారులు ఇస్తున్న మౌఖిక ఆదేశాలు పూర్తిగా మరోలా ఉండటంతో ఎన్యుమరేటర్లుగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**మ్యాపింగ్ సరే.. మధ్యలో మౌఖిక ఆదేశాల గందరగోళం**

రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 11వ తేదీన జనగణన కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైంది. గ్రామాలైనా, పట్టణాలైనా మొదటగా ఎన్యుమరేటర్లకు ఇచ్చిన జాబితా ప్రకారం మ్యాపింగ్ చేసుకోవడం, ఆపై ఇళ్లకు నెంబర్లు వేయడం, ఆ తర్వాత కుటుంబ వివరాలు నమోదు చేసుకోవడం మొదటి విడత విధి విధానం. అయితే, మ్యాపింగ్, ఇంటి నెంబర్లు వేసే ప్రక్రియ వరకు సజావుగానే సాగినప్పటికీ.. కుటుంబ వివరాల నమోదు దగ్గరకు వచ్చేసరికి ఉన్నతాధికారుల నుండి వచ్చిన మధ్యంతర మౌఖిక ఆదేశాలు ఈ మొత్తం కార్యక్రమాన్ని తీవ్ర వివాదంలోకి నెట్టాయి.

**ప్రశ్నలు వేయండి కానీ..**
**సమాధానం ప్రభుత్వ రికార్డుదే..**

జనగణన చేసేటప్పుడు కుటుంబ వివరాలతో పాటు ఆ ఇంట్లో ఎలాంటి వసతులు ఉన్నాయి? వంట గ్యాస్ వాడుతున్నారా? తాగునీరు ఎక్కడి నుండి వస్తోంది? ఇంట్లో కారు, లాప్‌టాప్, టీవీ లాంటివి ఉన్నాయా? అనే అనేక ప్రశ్నలను నమోదు చేయాల్సి ఉంటుంది. సహజంగా ఈ ప్రశ్నలు అడిగినప్పుడు కొందరు ఉన్నాయని, కొందరు లేవని సమాధానం ఇస్తారు. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎలా ఉన్నా అన్నింటికీ 'అవును' (ఉన్నాయి) అనే సమాధానమే రాయాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. ప్రజల ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమైనప్పుడు.. ప్రజలిచ్చిన సమాధానాలు ప్రభుత్వానికి ఎందుకు అక్కరలేదని ఎన్యుమరేటర్లు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు తమ వ్యక్తిగత సమాచారం ఇస్తే ఎక్కడ ప్రభుత్వ పథకాలు ఆగిపోతాయోనని ప్రజలు సైతం భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

**కొత్త విధానంతో లేనిది ఉన్నట్టు..**

ప్రభుత్వం దగ్గర ఉన్న పాత రికార్డుల ప్రకారం.. క్షేత్రస్థాయిలో సదరు వసతి లేకున్నా ఉన్నట్టే నమోదు చేయాలని కొత్త ఆదేశాలు జారీ అయ్యాయి. ఉదాహరణకు.. ఒక గృహానికి ప్రభుత్వం తరఫున మరుగుదొడ్డి మంజూరై ఉంటుంది. కానీ దాన్ని గుత్తేదారు (కాంట్రాక్టర్) తిన్నాడో, గృహస్థుడు తిన్నాడో తెలియదు కానీ అక్కడ మరుగుదొడ్డి నిర్మించలేదు. కానీ రికార్డుల్లో ఉంది కాబట్టి అక్కడ మరుగుదొడ్డి ఉన్నట్టుగానే చూపించాలని ఎన్యుమరేటర్లను ఆదేశిస్తున్నారు. అదే రకంగా గ్రామాల్లో మురికి కాలువలు, మున్సిపాలిటీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలు కనీసం పైపులైన్ కూడా లేని చోట్ల కూడా ఉన్నట్టుగానే రాయమంటున్నారు. ఇలా చేయడం వల్ల రికార్డుల్లో ఉన్న అబద్ధం చట్టబద్ధమవడమే కాకుండా.. మున్ముందు ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి జరిగే అవకాశమే లేకుండా పోతుందని మేధావులు ఆందోళన చెందుతున్నారు.

**ముందు నొయ్యి.. వెనుక గొయ్యి..**

ఈ తప్పుడు విధానాల వల్ల ఎన్యుమరేటర్ల పరిస్థితి ముందు నొయ్యి, వెనుక గొయ్యి చందంగా తయారైంది. అక్కడ లేని వసతిని ఉన్నట్టు రికార్డు చేస్తే.. రేపు ఎప్పుడైనా ఉన్నతాధికారుల విచారణ లేదా తనిఖీలు జరిగితే అది అవాస్తవమని తేలుతుంది. అలా జరిగితే తప్పుడు సమాచారం నమోదు చేసినందుకు ఎన్యుమరేటర్లపైనే చర్యలు తీసుకుంటామని అధికారులు బెదిరిస్తున్నారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం రాయకపోతే ఇప్పుడే చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు. ఈ దారుణమైన ఒత్తిడిపై తెలంగాణవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు నిరసనలకు దిగాయి. క్షేత్రస్థాయిలో లేని సమస్యలను తమపై రుద్ది, చివరకు తమనే బాధ్యులను చేయడం ఏంటని వారు నిలదీస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక తహసీల్దార్లకు ఉపాధ్యాయ సంఘాలు పెద్ద ఎత్తున వినతి పత్రాలు సమర్పించాయి. నిబంధనల ప్రకారం స్వేచ్ఛగా, ప్రజలు చెప్పిన నిజాలను నమోదు చేయనిస్తేనే జనగణన విధుల్లో పాల్గొంటామని, లేదంటే సర్వేను పూర్తిగా బహిష్కరిస్తామని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి గట్టి అల్టిమేటం జారీ చేశాయి.

# ఇంటర్ సిలబస్‌లో భారీ మార్పులు

**హైదరాబాద్, మే 26, సిరి న్యూస్:**

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యాశాఖ కీలక మార్పులు తీసుకొచ్చింది. కొత్త విద్యా సంవత్సరం నుంచి సరికొత్త సిలబస్, నూతన టెక్స్ట్ బుక్స్ అమల్లోకి రానున్నాయి. విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, సాంకేతిక అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు చేపట్టారు.

కొత్త పాఠ్యపుస్తకాలను మల్టీకలర్ డిజైన్‌తో రూపొందించడంతో పాటు QR కోడ్‌ల ద్వారా డిజిటల్ కంటెంట్ అందుబాటులోకి తీసుకొచ్చారు. దాదాపు అన్ని సబ్జెక్టుల్లో ఇంటర్నల్ అసెస్‌మెంట్, ప్రాక్టికల్స్ విధానాన్ని ప్రవేశపెట్టారు.

భాషా సబ్జెక్టుల్లో తెలంగాణ సంస్కృతి, స్థానిక యాసలకు ప్రాధాన్యం ఇచ్చారు. తెలుగు, ఉర్దూ, హిందీ, సంస్కృతం, అరబిక్, ఫ్రెంచ్, మరాఠీ, కన్నడ పుస్తకాలను కొత్త రూపంలో తీసుకొచ్చారు. అన్ని భాషా సబ్జెక్టులకు 20 మార్కుల అంతర్గత మూల్యాంకనం అమలు చేయనున్నారు.

సైన్స్ సబ్జెక్టులను ఎన్‌సీఈఆర్‌టీ ప్రమాణాలకు అనుగుణంగా మార్చారు. ఫిజిక్స్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, స్పేస్ సైన్స్ అంశాలతో కొత్త పాఠాలను చేర్చారు. ఫిజిక్స్, కెమిస్ట్రీలో ఇంటర్నల్స్, ప్రాక్టికల్స్‌కు ప్రత్యేక మార్కులు కేటాయించారు. మ్యాథ్స్‌లో కొత్త అధ్యాయాలు చేర్చడంతో పాటు పాత పునరావృత అంశాలను తొలగించారు.

ఆర్ట్స్, కామర్స్ విద్యార్థులకు కూడా విశ్లేషణాత్మక పద్ధతిలో సిలబస్ రూపొందించారు. హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్ సబ్జెక్టుల్లో ప్రాజెక్టులు, మ్యాప్‌లు, టైమ్‌లైన్‌లు, అప్లికేషన్ ఆధారిత అంశాలను చేర్చారు. కామర్స్, అకౌంటెన్సీలో కెరీర్ గైడెన్స్‌తో పాటు కృత్యాల ఆధారిత ఇంటర్నల్ మార్కులు అమలు చేయనున్నారు.

ఈ మార్పులు విద్యార్థులను జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేయడంతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచేందుకు ఉపయోగపడనున్నాయని విద్యాశాఖ భావిస్తోంది.

# హైదరాబాద్‌కు మరో కొత్త జీసీసీ

**హైదరాబాద్, మే 26, సిరి న్యూస్ :**

అత్యున్నతస్థాయి మౌలిక సదుపాయాలు, ప్రతిభావంతులతో కూడిన ట్యాలెంట్ పూల్ అందుబాటులో ఉండటం వల్ల ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు తమ గ్లోబల్ సామర్థ్య కేంద్రాల (జీసీసీ) ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంపిక చేసుకుంటున్నాయని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. జీసీసీల రాకతో మన ఐటి ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయన్నారు. న్యూయార్క్‌లోని ట్యారిటౌన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బయోటెక్ దిగ్గజం రీజెనరాన్ అమెరికా వెలుపల మొదటి జీసీసీని ఏర్పాటు చేయడానికి మన రాష్ట్రాన్ని ఎంపిక చేసుకోవడం మన ప్రతిష్ఠను మరింత పెంచుతుందని ఆయన సంతోషం వ్యక్తం చేసారు. రీజెనరాన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బ్యారీ కోవల్ ఆధ్వర్యంలో ఓ ప్రతినిధి బృందం మంత్రి శ్రీధర్‌బాబుతో సచివాలయంలో మంగళవారం భేటీ అయింది. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో జీసీసీ¾ఏర్పాటుకు సంబంధించి బ్యారీ కోవల్. తెలంగాణ లైఫ్ సైన్సెస్ సీఈవో సర్వేశ్‌సింగ్‌లు అవగాహన పత్రాల (ఎంఓయు)ను మార్చుకున్నారు. అనంతరం శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రెజెనరాన్‌కు ఐర్లాండ్, యూకే, జర్మనీ, నెదర్లాండ్స్ వంటి దేశాల్లో కార్యాలయాలు, ఉత్పత్తి కేంద్రాలు ఉన్నప్పటికీ హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న జీసీసీ ప్రత్యేకమైన గ్లోబల్ హబ్‌గా పనిచేస్తుందని తెలిపారు. ఇది ప్రపంచవ్యాప్తంగా సంస్థ కార్యకలాపాలను సమన్వయం చేస్తూ క్లినికల్ ట్రయల్స్ నిర్వహణ, అధునాతన డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంజినీరింగ్, కమర్షియల్ అనలిటిక్స్ వంటి అత్యున్నతస్థాయి డిజిటల్ సేవలను అందిస్తుందని చెప్పారు. జీసీసీల కేంద్రంగా ముంబయి, ఢిల్లీ, చెన్నైలను అధిగమించి హైదరాబాద్ రెండో స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, డిజిటల్ టెక్నాలజీల రంగాల్లో ఉన్న బలమైన ఎకోసిస్టం ప్రపంచ కంపెనీలను ఆకర్షిస్తోందన్నారు. జీనోమ్ వ్యాలీ విస్తరణ, త్వరలో ఏర్పాటు కానున్న గ్రీన్ ఫార్మా సిటీ వంటివి రాష్ట్ర లైఫ్ సైన్సెస్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాయని చెప్పారు. ప్రపంచంలో ప్రముఖ బయోటెక్నాలజీ సంస్థల్లో ఒకటైన రెజెనెరాన్ ఇప్పటికే అనేక ఔషధాలను అభివృద్ధి చేసి ప్రపంచవ్యాప్తంగా సేవలు అందిస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సమావేశంలో రెజెనెరాన్ జీసీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ ఓనాట్, సంస్థ ప్రతినిధులు, పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి తీపికబురు

- ప్రతి నెల ఒకటో తేదీకే జీతాలు చెల్లించాలని సీఎం ఆదేశం
- పంచాయతీ సిబ్బంది వేతనాలకు నెలకు రూ.50 కోట్లు విడుదల
- అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకూ సమయానికి జీతాలపై స్పష్టత

**హైదరాబాద్, మే26, సిరి న్యూస్**

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం తీపికబురు అందించింది. సుమారు 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెల ఒకటో తేదీననే జీతాలు చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐఏఎస్ అధికారులకు సమయానికి జీతాలు అందినట్లే, క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ సిబ్బందికీ వేతనాలు అందాలని స్పష్టం చేశారు. మంగళవారం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం పలు కీలక సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాల చెల్లింపులో జాప్యం జరగకుండా ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ.50 కోట్లను ప్రత్యేకంగా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కేవలం పంచాయతీ సిబ్బందికే కాకుండా, అన్ని శాఖల పరిధిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ నెల మొదటి రోజే జీతాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. జీతాల చెల్లింపులో ఒక్కరోజు ఆలస్యమైనా సహించేది లేదని హెచ్చరించారు. గ్రామ పంచాయతీల ఆర్థిక స్వయంప్రతిపత్తిని బలోపేతం చేసే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ట్రెజరీ ఖాతాలో జమ చేయాలన్న నిబంధనను రద్దు చేయాలని సూచించారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం2018లోని సెక్షన్ 70(3)కు సవరణలు చేసి, పంచాయతీల ఆదాయాన్ని ప్రభుత్వ ట్రెజరీకి బదులుగా ఆయా పంచాయతీల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. దీంతో పంచాయతీల ఆర్థిక స్వేచ్ఛ పునరుద్ధరించబడుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. పెన్షన్ల పంపిణీ విధానంలోనూ మార్పులు చేయాలని సీఎం సూచించారు. ప్రస్తుతం పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న పెన్షన్లను ఇకపై నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని చెప్పారు. ఈ విధానం వల్ల పారదర్శకత పెరుగుతుందని, అనర్హులను గుర్తించడం సులభమవుతుందని తెలిపారు. ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్, సామాజికఆర్థిక కుల గణన డేటా ఆధారంగా పెన్షన్ల క్రమబద్ధీకరణ చేపట్టాలని ఆదేశించారు. అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

**హైదరాబాద్, మే 26:**

యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోమారు ఆరోపించారు. యుద్ధ ప్రభావంతో యూరియా సరఫరాలో అంతరాయం ఏర్పడిందని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌కు ముందే కేంద్రాన్ని పలు మార్లు కోరినా సమస్య కొనసాగుతోందన్నారు. యూరియా సరఫరా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుందని చెప్పారు. రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. పంట వ్యర్థాలను తగలబెట్టడం రైతుల భవిష్యత్తుకే ప్రమాదమని హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని, నేలలోని పోషకాలు తగ్గిపోవడంతో య□రియా, పురుగుమందుల ప్రభావం కూడా తగ్గిపోతుందని మంత్రి తెలిపారు. భూమిలో కలియదున్నాలని రైతులకు సూచించారు. అయినప్పటికీ పంట అవశేషాలను కాల్చితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శాటిలైట్ సాంకేతికత ద్వారా పంట అవశేషాల దహనాన్ని గుర్తిస్తున్నామన్నారు. రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందజేస్తామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంపై బీజేపీ చేస్తున్న విమర్శలు అన్యాయమన్నారు. ఎల్‌నినో ప్రభావంతో సాధారణంగా పడే వర్షాలు తగ్గే అవకాశం ఉందని మంత్రి హెచ్చరించారు. అందువల్ల రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని చెప్పారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

# పోక్సో కేసులో భగీరథ్‌కు మూడు రోజుల పోలీసు కస్టడీ

**హైదరాబాద్, మే26, సిరి న్యూస్ :**

పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్‌కు మల్కాజ్‌గిరి కోర్టు మూడు రోజుల పోలీసు కస్టడీ మంజూరు చేసింది. ఈ మేరకు ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది.

విచారణ కోసం భగీరథ్‌ను ఏడు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరారు. అయితే కోర్టు మూడు రోజులకే అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం చర్లపల్లి జైలులో ఉన్న భగీరథ్‌ను పేట్‌బషీరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు.

పోలీసు కస్టడీ పిటిషన్‌ను భగీరథ్ తరపు న్యాయవాది కరుణాసాగర్ వ్యతిరేకించారు. కస్టడీకి అనుమతి ఇస్తే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల మధ్య మాత్రమే విచారణ జరపాలని కోర్టును కోరారు. విచారణకు ముందు, తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించాలని, విచారణ సమయంలో బలవంతపు పద్ధతులు వాడకుండా పోలీసులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలతో మే 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. బాధితురాలి వాంగ్మూలం అనంతరం పోలీసులు కేసులో మరిన్ని కఠిన సెక్షన్లు చేర్చారు. మే 16న హైకోర్టులో మధ్యంతర రక్షణ లభించకపోవడంతో పోలీసులు భగీరథ్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టు అతనికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

# ఎంఐఎం కనుసన్నల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్

**హైదరాబాద్, మే 26, సిరి న్యూస్ :**

రాష్ట్రంలో గతంలో పాలించిన బీఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ రెండూ ఎంఐఎం (మజ్లిస్) కనుసన్నల్లో నడుస్తూ హైదరాబాద్ నగర ప్రజలను తీవ్రంగా మోసం చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరంలోని ప్రధాన సమస్యలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్, బీఆరఎస్‌ల తీరును ఎండగట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో గరీబోళ్లను నిలువునా ముంచితే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అంటూ అదే తరహాలో ప్రజలను వంచిస్తోందని మండిపడ్డారు. నివేదికల పేరుతో కాలయాపన చేస్తూ రెండు పార్టీలు కూడా నగరంలోని పేదలకు తీవ్ర అన్యాయం చేశాయని ఆరోపించారు. జీహెచ్ఎంసీ పరిధిని విభజించి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అనే ఆలోచన కేవలం మజ్లిస్ పార్టీ ప్రయోజనాల కోసమేనని స్పష్టం చేశారు. మూడు భాగాలుగా విడగొడితే తప్ప మజ్లిస్ గెలవలేని పరిస్థితి ఉందని, అందుకే వారి కోసం జీహెచఎంసీని అశాస్త్రీయంగా మూడుగా విభజించారని ఆయన విమర్శించారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జిల్లాల విభజనలో ఒకే అసెంబ్లీ నియోజకవర్గం మూడు జిల్లాల్లోకి పోయేలా గందరగోళం సృష్టించారని, ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని ధ్వజమెత్తారు. అధికారులను మ్యాప్ అడిగితే వారి వద్ద ఎలాంటి స్పష్టత లేదని, ఎక్కడ ఏ సరిహద్దు వస్తుందో తెలియకుండానే నగరాన్ని ముక్కలు చేయడానికి కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. నగరంలో తాగునీటి సరఫరా వ్యవస్థ పూర్తిగా పడకేసిందని రామచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు, నాలుగు రోజులకు ఒకసారి కూడా నీళ్లు రాక ప్రజలు ట్యాంకర్లపై ఆధారపడుతున్నారని, జలమండలి తీవ్రంగా విఫలమైందని విమర్శించారు. మరోవైపు వర్షం వస్తే బస్తీలన్నీ మునిగిపోయే పరిస్థితి ఉందని, బీఆర్ఎస్ హయాంలో వరదలు వస్తే ఇళ్లల్లో నీళ్లు చేరిన వారిలో కొంతమందికి ఇచ్చిన రూ.10 వేల సాయం కూడా ఆ పార్టీ నేతల జేబుల్లోకి పోయిందని గుర్తు చేశారు. రోడ్ల పరిస్థితి దారుణంగా ఉన్నా పట్టించుకునే నాథుడే లేడన్నారు. హిల్ట్ పాలసీ పేరుతో కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించాలనే నెపంతో లోపల ఉన్న పారిశ్రామిక ప్రాంతాలను రెసిడెన్షియల్ జోన్లుగా మార్చి భారీ రియల్ ఎస్టేట్ కుంభకోణానికి తెరలేపారని ఆరోపించారు. పరిశ్రమల తరలింపు వల్ల ఎంతమంది ఉపాధి కోల్పోతారు.. ఎంతమందికి కొత్తగా ఉద్యోగాలు వస్తాయి అనే అంశంపై ప్రభుత్వం ఎలాంటి స్పష్టత లేదన్నారు. గత ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కమీషన్ల శాతాన్ని 30% నుండి 40%కి పెంచి బిల్డర్లను వేధిస్తోందని, దీంతో నగరంలో కొత్త వెంచర్లు రాక రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా దెబ్బతిన్నదని ఆయన తెలిపారు.

# జగిత్యాలలో కేంద్రీయ విద్యాలయానికి స్థల పరిశీలన

**జగిత్యాల, మే 26, సిరి న్యూస్**

జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయానికి సంబంధించిన స్థలాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం పరిశీలించారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో జగిత్యాల ప్రాంతం విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగిత్యాలకు మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి నర్సింగాపూర్ శివారులోని సర్వే నెంబర్ 437లో ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రీయ విద్యాలయ నిబంధనలకు అనుగుణంగా స్థలాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకంగా భూమి కేటాయించాలని నివేదించినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కూడా ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు.

నర్సింగాపూర్ ప్రాంతంలో ఇప్పటికే ముప్పై మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఐటీఐ, అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. వృద్ధాశ్రమం కూడా అక్కడే ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రీయ విద్యాలయం రావడంతో ఆ ప్రాంతం పూర్తి స్థాయి విద్యా కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు లక్ష్యంగా పనిచేస్తోందని వివరించారు. చల్‌గల్ ప్రాంతంలోని వ్యవసాయ పరిశోధనలకు సంబంధించిన భూముల్లో పన్నెండు ఎకరాలను యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం కోసం కేటాయించినట్లు మంత్రి తెలిపారు.


# అజ్ఞాతంలో మరో 47మంది మావోయిస్టులు

- తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు నలుగురే
- లొంగిపోయిన నరహరి, ధనమ్మ జంటకు చెక్కులు అందచేత
- గణపతి తదితరులు కూడా వెంటనే లొంగిపోవాలి
- డీజీపీ ఆనంద్ పిలుపు

**హైదరాబాద్, మే 26, సిరి న్యూస్ :**

మావోయిస్టు పార్టీలో నాలుగున్నర దశాబ్దాల పాటు పనిచేసిన పసునూరి నరహరి అలియాస్ సంతోష్ ఈనెల 12న తన భార్యతో పోలీసుల ఎదుట లొంగిపోగా వారిని మంగళవారం డీజీపీ కార్యాలయంలో వి□డియా ఎదుట ప్రవేశపెట్టారు. లొంగిపోయిన వారిద్దరికి రూ.25 లక్షలు, రూ.20 లక్షలు చొప్పున డీజీపీ సీవీ ఆనంద్ చెక్కులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 47మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. అందులో తెలంగాణాకు చెందిన వారు ముగ్గురు, ఏపీకి చెందిన వారు ఒకరు, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు 15, జార్ఖండ్ 13, ఒడిశాకు చెందిన 15మంది ఉన్నారని వివరించారు. 2024 నుండి ఇప్పటివరకు 822 మంది మావోయిస్టులు లొంగిపోయారని పేర్కొన్నారు. మొత్తం 334 ఆయుధాలతో వీరంతా తెలంగాణ పోలీసులు ఎదుట లొంగిపోయారని చెప్పారు. ఇక తెలంగాణా పోలీసులు ముందు లొంగిపోయిన ఒడిశాకు చెందిన మావోయిస్టులను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించామన్నారు. మన రాష్ట్రానికి చెందిన మావోయిస్టులను త్వరలో వారి ప్రాంతాలకు వెళ్లి స్వయంగా కలుస్తానని డీజీపీ స్పష్టం చేశారు. తెలంగాణకు చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతితోపాటు జాడే రత్నబాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు లొంగిపోవాలని ఈ సందర్భంగా వారికి డీజీపీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. వి□రు లొంగిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సదుపాయాలు కల్పిస్తామని హావి□ ఇచ్చారు.

## సంపాదకీయం



# మానవీయ శూన్యతపై సీఎం విజయ్ 'శస్త్రచికిత్స'

కోయంబత్తూరులో పదేళ్ల మైనర్ బాలికపై జరిగిన హత్యాచారం కేసు వివరాలను వెల్లడించే ప్రెస్‌మీట్‌లో బాధ్యతారాహిత్యంగా, నవ్వుతూ వ్యవహరించిన ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారుల తీరు సభ్యసమాజం తలదించుకునేలా చేసింది. సమాజంలో మానవత్వాన్ని నిలువునా పాతర వేస్తూ కోయంబత్తూరు జిల్లా సూలూరులో పదేళ్ల అమాయక బాలికపై జరిగిన హత్యాచార ఉదంతం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. ఒక పసి ప్రాణం క్రూరత్వానికి బలైపోయి, బాధిత కుటుంబం తీరని శోకంలో మునిగిపోతే, ఆ కేసు వివరాలు వెల్లడించడానికి మీడియా ముందుకు వచ్చిన కొందరు ఉన్నత స్థాయి ఐపీఎస్ అధికారులు ప్రవర్తించిన తీరు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. విలేకరుల సమావేశం ప్రారంభానికి ముందు సదరు మహిళా ఐజీ సహా ముగ్గురు అధికారులు సున్నితత్వాన్ని మరచి, నవ్వుతూ జోకులు వేసుకోవడం కెమెరాల లైవ్ స్ట్రీమింగ్‌లో రికార్డై బహిర్గతమైంది. ఈ అమానవీయ ప్రవర్తనపై ప్రజల్లో వెల్లువెత్తిన ఆగ్రహాన్ని తీవ్రంగా పరిగణించిన తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ సదరు ముగ్గురు ఐపీఎస్ అధికారులను తక్షణమే సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయం. పాలనా పగ్గాలు చేపట్టిన కొద్దిరోజుల్లోనే సీఎం విజయ్ తీసుకున్న ఈ కఠినమైన నిర్ణయం వ్యవస్థలో బాధ్యతారాహిత్యాన్ని ఎంతమాత్రం సహించేది లేదనే బలమైన హెచ్చరికను పంపింది. బాధితుల పట్ల కనీస సానుభూతి, సమాజం పట్ల జవాబుదారీతనం లేని అధికారులు ప్రజా సేవలో కొనసాగడానికి అనర్హులంటూ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు అక్షరసత్యాలు. సున్నితమైన, దారుణమైన నేరాల దర్యాప్తును పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులే ఇలాంటి చులకన భావాన్ని ప్రదర్శిస్తే, కింది స్థాయి సిబ్బందికి ఎలాంటి సంకేతాలు వెళ్తాయి? ఖాకీ దుస్తులకు ఉండాల్సిన హుందాతనాన్ని, నైతిక బాధ్యతను కొందరు అధికారులు మరుస్తున్నారనడానికి ఈ ఘటనే ప్రత్యక్ష నిదర్శనం. చట్టాలను అమలు చేయడమే కాదు, బాధితులకు మానసిక స్థైర్యాన్ని ఇవ్వడం కూడా రక్షక భట వ్యవస్థ ప్రాథమిక కర్తవ్యమని గుర్తుంచుకోవాలి. వ్యవస్థాగత సంస్కృతిలో పూర్తిస్థాయిలో మార్పు రావాలి..కేవలం కొద్దిమంది అధికారులను సస్పెండ్ చేయడం వల్ల మాత్రమే సమస్య పూర్తిగా పరిష్కారం కాదు. పోలీసు వ్యవస్థలోని సున్నితత్వ లోపాన్ని సరిదిద్దాలి. సున్నితమైన కేసులను డీల్ చేసే సమయంలో మీడియా ముందు, సమాజం ముందు ఎలా ప్రవర్తించాలనే దానిపై అధికారులకు ప్రత్యేక శిక్షణ, జవాబుదారీతనం అవసరం. మహిళలు, పిల్లలపై జరిగే అకృత్యాల విషయంలో కనీసం మహిళా అధికారులైనా మరింత మానవీయ కోణంలో స్పందిస్తారని ఆశించే సమాజానికి ఈ ఘటన తీవ్ర నిరాశను మిగిల్చింది. నిందితులను కేవలం 24 గంటల్లోనే అరెస్ట్ చేసినప్పటికీ ప్రెస్‌మీట్ వివాదం వల్ల పోలీసుల కష్టం బూడిదలో పోసిన పన్నీరైంది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ఇలాంటి జుగుప్సాకరమైన నేరాలకు పాల్పడే వారి వెన్నులో వణుకు పుట్టేలా చట్టాలను వేగంగా అమలు చేయాలి. సీఎం విజయ్ ఆదేశించినట్లు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా నిందితులకు అత్యంత త్వరగా ఉరిశిక్ష లేదా కఠినమైన శిక్షలు పడేలా చూడటమే కాకుండా, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి. అధికార హోదా తెచ్చే అహంకారం కంటే, బాధితుల వేదనను అర్థం చేసుకునే గుణమే ఒక ఉత్తమ అధికారికి అసలైన అలంకారం. ప్రెస్‌మీట్‌లో నవ్వుల వ్యవహారంపై సీఎం విజయ్ తీసుకున్న ఈ కఠినమైన చర్య కేవలం తమిళనాడుకే కాదు, దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నతాధికార యంత్రాంగానికి ఒక పెద్ద గుణపాఠం. ఇకనైనా వ్యవస్థ తన బాధ్యతను గుర్తించి, మహిళలు, చిన్నారులకు సురక్షితమైన సమాజాన్ని అందించే దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆశిద్దాం.

# పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.

- పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి.
- విధుల్లో క్రమశిక్షణతో వ్యవహరించాలి.
- డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలి.
- చిన్న శంకరంపేట్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన మెదక్ ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు .




**రామాయంపేట, (చిన్న శంకరంపేట) మే 26 (సిరి న్యూస్)మెదక్ జిల్లా**

చిన్న శంకరంపేట్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించిన ఎస్పీ.. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేసుల విచారణలో నిర్లక్ష్యం లేకుండా సమయపాలనతో విధులు నిర్వహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న చర్యలపై కూడా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన ఎస్పీ.. ముఖ్య కూడళ్లు, వ్యాపార ప్రాంతాలు, ప్రమాదకర ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు పనిచేసేలా చూడాలని అధికారులకు సూచించారు. నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేసి నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. స్టేషన్ రిసెప్షన్‌ను పరిశీలించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న రెమావతి ని ఆమె బాధ్యతల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు అండగా నిలుస్తూ, వారి ఫిర్యాదులను సక్రమంగా రాయించడంలో సహకరించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ అవసరమైన సహాయం అందించాలని తెలిపారు.అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ.. విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట సీఐ లు సైదా, సందీప్ రెడ్డి, ఎస్సై శివనందం సిబ్బంది ఉన్నారు.



# బక్రీద్ నేపథ్యంలో అప్రమత్తంగా విధులు

- మరో రెండు రోజుల పాటు కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలి.
- భోదన్ చౌరస్తా చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు.

**మెదక్ మే,26(సిరిన్యూస్)**





బక్రీద్ పండుగ నేపథ్యంలో మెదక్ జిల్లాలో అప్రమత్తంగా విధులు నిర్వహిచాలని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మెదక్ పట్టణ పరిధిలోని భోదన్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వాహనాల తనిఖీ విధానం, రికార్డుల నిర్వహణ, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సంబంధిత అనుమతి పత్రాలు, రవాణా ధృవపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీ చేసిన వాహనాల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు.అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ హెచ్చరించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ముఖ్యంగా రాత్రి వేళల్లో విధులు నిర్వహించే సిబ్బంది ట్రాఫిక్ బ్యాటన్స్, రిఫ్లెక్టివ్ జాకెట్లు తప్పనిసరిగా వినియోగించాలని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద కదలికలపై వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు.మరో రెండు రోజుల పాటు ఇదే విధంగా కట్టుదిట్టమైన తనిఖీలు కొనసాగిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు.ఎస్పీ గారి వెంట డియస్పి ప్రసన్న కుమార్, సీఐ మహేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- మహిళా సంఘాలకు రూ. 2 కోట్ల రుణాల పంపిణీ
- సంగారెడ్డి పట్టణానికి 212 ఇందిరమ్మ ఇల్లు మంజూరు
- టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల రెడ్డి
- పట్టణంలో 29 వేల మంది మహిళలకు ప్రభుత్వ చీరల బహూకరణ

**సంగారెడ్డి, సిరి న్యూస్:**

రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వ చీరల పంపిణీ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై, మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనితతో కలిసి మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల రెడ్డి మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యుల ఆర్థికాభివృద్ధి కోసం ఇప్పటివరకు రెండు కోట్ల రూపాయల రుణాలను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డీ లేని రుణాలను పూర్తిగా మహిళా సంఘాల సభ్యులకు అందించి ఆదుకుందన్నారు. అలాగే ఇందిరా శక్తి పథకం కింద జిల్లాలో 119 మందికి రుణాలను మంజూరు చేసినట్లు వివరించారు. సంగారెడ్డి పట్టణంలో అర్హులైన పేదల కోసం 212 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో అనర్హులకు కేటాయించిందని, అప్పట్లో అధికారులైనా, ప్రజాప్రతినిధులైనా ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వమని, అధికారులు, ప్రజాప్రతినిధులు నిత్యం




ప్రజల మధ్యే ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం పట్టణంలో రెండు ఆకర్షణీయమైన రంగుల్లో 29 వేల మంది మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వ చీరలను పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, టీఎంసీ విజయభారతి, స్థానిక కౌన్సిలర్లు మరియు పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై చర్యలు నిలిపివేయాలి.

- ముందు వడ్లు కొనండి అని చెప్పినందుకు రిమూవల్ లెటరా.?
- మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మదేవేందర్ రెడ్డి.

**మెదక్ మే,26(సిరిన్యూస్)**



పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపడుతున్న మంత్రి, ఎమ్మెల్యేలకు ముందు రైతుల వడ్లు కొనుగోలు చేయాలని సూచించినందుకు ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై చర్యలు తీసుకోవడం అన్యాయమని మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి విమర్శించారు.కార్మికులకు ప్రజల పక్షాన మాట్లాడే హక్కు ఉందనే విషయాన్ని గుర్తించకుండా అధికారులు మూర్ఖంగా వ్యవహరించడం బాధాకరమని పేర్కొన్నారు.పెరిగిన పెట్రోల్,డీజిల్ ధరలపై జగిత్యాలలో నిరసన చేపడుతున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు "ముందు వడ్లు కొనండి" అని చెప్పినందుకు జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్ డ్రైవర్ అశోక్‌కు డ్యూటీకి రావద్దంటూ రిమూవల్ లెటర్ ఇవ్వడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.డ్రైవర్ అశోక్ తాను ఏ రాజకీయ పార్టీని లేదా నాయకుడిని విమర్శించలేదని, రైతుల సమస్యల గురించి మాత్రమే మాట్లాడానని స్పష్టం చేసినప్పటికీ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రిమూవల్ లెటర్ జారీ చేయడం కార్మిక హక్కుల ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలపై స్పందించడం ప్రతి ఉద్యోగి కనీస బాధ్యత అని పేర్కొన్నారు. రైతుల తరపున మాట్లాడిన డ్రైవర్ అశోక్‌ను అభినందిస్తున్నామని తెలిపారు. వెంటనే డ్రైవర్ అశోక్‌పై తీసుకున్న చర్యలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి, ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి

**తూప్రాన్ సీఐ వెంకటరాజు గౌడ్**

**వెల్దుర్తి,మే 26, (సిరి న్యూస్ )**



క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, క్రికెట్, తదితర క్రీడలు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తూప్రాన్ సీఐ వెంకటరాజు గౌడ్ అన్నారు. వెల్దుర్తి మండలం కుక్కునూరు గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటును ఫైనల్ మ్యాచ్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేయడానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తూప్రాన్ సిఐ వెంకట్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ, తన సొంత నిధులతో కేపీఎల్ టోర్నమెంట్ను ఏర్పాటు చేసిన యువకుడు విశ్వేశ్వరు ను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాల వల్ల యువత చెడు మార్గంలోకి పోకుండా నిత్యం క్రీడలతో ఆరోగ్యంతో పాటు మేధాశక్తి కూడా పెరుగుతుందని వారు అన్నారు. అంతేకాకుండా యువత డ్రగ్స్, ఆల్కహాల్ లాంటి చెడు వ్యసనాలు పోకుండా క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని,వారు అన్నారు. ఈ కేపీఎల్ టోర్నమెంట్లో విన్నర్ గా గెలిచిన మెదక్ జట్టుకు 15000 నగదు అలాగే ట్రోఫిని అందజేశారు. రన్నర్ గా ఉన్న నారాయణపూర్ జట్టుకు పదివేల నగదు ట్రోఫిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు, కేపీఎల్ టోర్నమెంట్ నిర్వాహకుడు విశ్వేశ్వర్, గ్రామ సర్పంచ్ సాయిలు గ్రామ ఉపసర్పంచ్ నవీన్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ శాఖ అధికారిగా ఉపేందర్



**మెదక్ మే,26(సిరిన్యూస్)**

బిసి సంక్షేమ శాఖ అధికారిగా కే. ఉపేందర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కమీషనరేట్ నుండి బదిలీ పై మెదక్ వచ్చారని తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ క్యాంప్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ కు పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా ప్రజలకు మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## కలిసికట్టుగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి..

### దళిత సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం.




**రామాయంపేట, మే 26 (సిరి న్యూస్)**

రామాయంపేట మండల కేంద్రంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లాలో ఆయా సంఘాల బాధ్యులు హాజరై బాధితుల సమస్యలను విని సంబంధిత పత్రాలను పరిశీలించడం జరిగింది. ఈ మేరకు బాధితులు వారికున్న సమస్యలతో పాటు దరఖాస్తు ఫారాలు సంబంధిత రికార్డులను దళిత సంఘాల పెద్దలకు అప్పగిస్తూ సమస్యల పరిష్కార దిశగా న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ బాధిత దరఖాస్తులలో భూమి, హాస్పిటల్ ,గ్రామపంచాయతీ ప్రైవేటు ప్లాట్ల సమస్యలు రాగా , ఈ సమస్యల పరిష్కారానికి దళిత సంఘాల జేఏసీగా అందరం కలిసికట్టుగా ఉండి సమస్యల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం పనిచేసి బాధితులు ఆదుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘాల బాధ్యులు పాతూరి రాజు, దుబాసి సంజీవ్, ఉషన్న గారి మురళి, మాసాయిపేట మల్లేశం, శ్యామల అశోక్, లద్ద నర్సింలు, దండోల్ల సామెల్, సిద్ధ రాములు తదితర బాధితులు పాల్గొన్నారు.

## వి ఓ ఎ ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

### తహసీల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న వివోఏలు




**వెల్దుర్తి,మే 26,( సిరి న్యూస్):**

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట వి ఓ ఎ లు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరవధిక సమ్మెకు సంబంధించి మండల తాహా సిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐదువేల వేతనంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి 20,000 కనీస వేతనంతో పాటు ఆరోగ్య భద్రత కార్డు, అలాగే అర్హత పొందిన వి ఓ ఏ, లను సీసీ లుగా గుర్తించాలని, ట్యాబ్లు అందుబాటులోకి తేవాలని, జీవో నెంబర్ 58 నీ సవరించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ కల్పించాలని వినతి పత్రం అందజేశారు. లేనిపక్షంలో నిరవధిక సమ్మె చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి ఓ ఏ ల మండల అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి ధనలక్షి , కోశాధికారి సంతోష్, లు పాల్గొన్నారు

## ఆసియా బీచ్ వాలీబాల్ కు తెలుగు క్రీడాకారులు..

- **భారత జట్టులో చోటు దక్కించుకున్న రామ కృష్ణంరాజు, కృష్ణ చైతన్య**
- **చైనీస్ తైపీ వేదికగా జూన్ 4 నుంచి పోటీలు**
- **అంతర్జాతీయ స్థాయిలో ఇప్పటికే పలు పతకాలు సాధించిన ఆటగాళ్లు**

**రామచంద్రపురం, మే 26, (సిరి న్యూస్):**



తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు ప్రముఖ బీచ్ వాలీబాల్ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో మరోసారి సత్తా చాటేందుకు సిద ్ధమ య్యారు. హైదరాబాద్‌లో కస్టమ్స్ & జీఎస్టీ విభాగంలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ముదునూరి రామ కృష్ణంరాజు, సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వేలో ఉద్యోగం చేస్తున్న పెన్మత్స కృష్ణ చైతన్య 2026 జూన్ 4 నుంచి 7 వరకు చైనీస్ తైపీ లో జరగనున్న ఏవీసీ సీనియర్ ఆసియా బీచ్ వాలీబాల్ టూర్‌కు భారత పురుషుల బీచ్ వాలీబాల్ జట్టులో ఎంపికయ్యారు.వీరిద్దరూ గత అనేక సంవత్స రాలుగా భారత బీచ్ వాలీబాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచారు. పలు అంతర్జాతీయ పోటీల్లో పతకాలు సాధించి దేశానికి కీర్తి తీసుకొచ్చారు.తాజాగా మరోసారి ఆసియా స్థాయి టోర్నమెంట్‌కు ఎంపిక కావడంతో క్రీడాభిమానులు, స్నేహితులు, సహచర ఉద్యోగులు మరియు శ్రేయోభిలాషులు ఇద్దరు క్రీడాకారులను అభినందించారు. రాబోయే పోటీల్లో భారత జట్టుకు విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# నల్లవల్లి రైతుల భూములను కాపాడాలి

- **మంత్రి కొండా సురేఖకు రైతుల వినతి**

**గుమ్మడిదల, మే 26 (సిరి న్యూస్):**



గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి గ్రామానికి చెందిన సర్వే నంబర్లు 142, 160లో ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ ప్రక్రియను నిలిపివేసి, జారీ చేసిన గెజిట్‌ను వెనక్కి తీసుకోవాలని రైతులు దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ కు వినతిపత్రం సమర్పించారు. మంబాపూర్ అర్బన్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ హాజరైన సందర్భంగా నల్లవల్లి గ్రామ రైతులు ఆమెను కలిసి తమ సమస్యను వివరించారు. గ్రామంలోని సర్వే నంబర్లు 142, 160 పరిధిలోని భూములను ప్రభుత్వం భూసేకరణ కోసం గుర్తించిందని, ఈ భూములపై అనేక కుటుంబాలు సంవత్స రాలుగా వ్యవసా యం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. వ్యవసాయ భూములను కోల్పోతే రైతు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడు తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. భూసేకరణ విషయంలో ప్రభుత్వం మరోసారి పునఃసమీక్ష నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. సాగు చేస్తున్న భూములను రక్షించి రైతుల జీవనాధారాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు రైతులు వ్యతిరేకం కాదని, అయితే పేద రైతుల జీవనోపాధిని దెబ్బతీసే విధంగా భూసేకరణ జరగకూ డదని పేర్కొన్నారు. వ్యవసాయం ఒక్కటే ఆధారంగా జీవిస్తున్న కుటుం బాలకు ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో భూములను కాపాడాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుల పక్షాన పోరాటం చేస్తున్న బాబు ఖాన్, రాజబోయిన శ్రీనివాస్, పులిమామిడి రవి, రాజు గౌడ్, ఎర్రోళ్ల పోచయ్య, విజయ రామకృష్ణ, కుమ్మరి ఆంజనేయులు, శ్రీశైలం, కుర్మ పాపయ్య, భాను ప్రకాష్, కుర్మ కొమురయ్య, ఎర్రోళ్ల నాగులు, పట్నం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఉల్లాస్' ఒక పథకం కాదు, సామాజిక ఉద్యమం

- **జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు**
- **మున్సిపాలిటీలో ఉల్లాస్– అక్షరాస్యతపై శిక్షణ కార్యక్రమం**

**జోగిపేట, మే 26, (సిరి న్యూస్)**




ఉల్లాస్ అనేది కేవలం ఒక పథకం కాదని, సామాజిక ఉద్యమమని, ఆర్పీలు, బీఎల్ఓలు ప్రతి వార్డులో నిరక్ష్యరా స్యులను గుర్తించాలని జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు ముదిరాజ్ అన్నారు. జోగిపేటలోని మున్సిపల్ కార్యాలయంలో ఆర్పీ, బీఎల్ఓలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 'ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం'లో భాగంగా అందోల్–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యతను పూర్తిగా నిర్మూలించి రాష్ట్రాన్ని సంపూర్ణ అక్షరాస్యత వైపు నడిపించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని 15 నిండిన ప్రతి నిరక్ష్యరాస్యుడిని గుర్తించి చదవడం, రాయడం లెక్కలు నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దే భాద్యత మనందరిపై ఉందన్నారు. అక్షరం విలువ తెలిసిన మహిళలుగా మీరంతా చొరవ చూపితే జోగిపేట సంపూర్ణ అక్షరాస్యత పట్టణంగా తీర్చిదిద్దవచ్చన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఓ మౌనిక, స్వరూప, కోఆర్డినేటర్ బిక్షపతితో పాటు ఏఎల్ఎఫ్, ఆర్పీలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా అందిస్తాం

- **3వ వార్డులో బోరుబావి పనులకు శ్రీకారం**

**గుమ్మడిదల, మే 26 (సిరి న్యూస్):**



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో నూతన బోరుబావి ఏర్పాటు పనులను సోమవారం ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ అభిశెట్టి రాజశేఖర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్య క్రమానికి మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి వార్డులో తాగునీటి సరఫరా సక్రమంగా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల అభివృద్ధికి మున్సిపాలిటీ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బోరుబావి ఏర్పాటు ద్వారా స్థానికులకు తాగునీటి సమస్యకు ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా, వార్డు కౌన్సిలర్లు సోనీ, వరలక్షి , రమేష్, నాయకులు కృష్ణ, శేఖర్ రెడ్డి, హుస్సేన్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, సత్యనారాయణ, మంగయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇస్తుంది.

- **ప్రతి ఒక్క పెన్షన్ దారుడు తప్పనిసరిగా ఆధార్ అప్డేషన్ చేసుకోవాలి.**
- **12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత.**

**సదాశివపేట. మే 26. (సిరి న్యూస్)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెంక్షన్ లబ్ధిదా రులకు నిర్వహించిన ఆధార్ అప్డేషన్ కార్యక్రమాన్ని విజ యవంతంగా పూర్తి చేసిన 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు.సదాశివపేట పట్టణంలోని 12 వ వార్డు నందు కాంగ్రెస్ కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు ప్రతి ఇంటిలోని చేయూత పెంక్షన్ ద్వారా లబ్ధిపొందు తున్నటువంటి పెన్షన్ దారులకు ఆధార్ కార్డు అప్డేషన్ కార్యక్రమాన్ని పిఎంఆర్ గణేష్ మండపంలో ప్రతేక క్యాంపును విజయవంతంగా నిర్వహించారు. ఆధార్ అప్డేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినపులి మామిడి మమతకు వార్డు ప్రజలు ప్రతేకంగా హృదయ పూర్వక అభినందనలు తెలియ జేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి తమ వంతు సహాయాన్ని అందిస్తూ అంకితభావంతో కార్యక్రమాన్ని పూర్తి చేయడం అభినందనీయమన్నారు. వృద్ధులు, మహిళలు, వికలాంగులు, చేనేత పెన్షనర్లు, దివ్యాంగులు సహాఅందరికీ సులభంగా సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం గొప్ప విషయం.12వ వార్డు అభివృద్ధి మరియు ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే నాయకత్వాన్ని మమత మరోసారి నిరూపించారు.ప్రజల అవసరాలను గుర్తించి సకాలంలో స్పందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయం. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామన్నారు. ఈ అప్డేషన్ కార్యక్రమం ఈ ఒక్కరోజు కాకుండా జూన్ 2 వరకు ఉంటుందని, అందుబాటులో లేని ప్రజలు కూడా తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే మళ్ళీ వార్డ్ ఆఫీసర్ ను పిలిచి అప్డేట్ చేయిస్తామన్నారు. మన ప్రభుత్వం జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు కొత్త పింఛన్ల పథకాన్ని ప్రారంభి స్తారని, అప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరూ కొత్తగా అప్లై చేసు కోవచ్చని ప్రజలకు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాటలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తు న్నారని ఎవ్వరూ కూడా బాధ పడొద్దని పులిమామిడి మమత అన్నారు. ఈ కార్యక్రమంలో 12 వ వార్డు ఆఫీసర్ బోడగామా రజనీకాంత్, వార్డు ప్రజలు చీలం సురేష్, పద్మమాణిక్యం, పరమదాసు తాలెల్మ రాము, ఫయాజ్, ఫహీం, చోటు, నీలి శ్రీనివాస్, మేకల సంగన్న, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

- **చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుంది..**
- **ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నాం..**
- **38,402 మంది రైతుల అకౌంట్లో 423,52 కోట్ల రూపాయలు జమ**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**మెదక్ మే,26(సిరిన్యూస్)**




కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.ధాన్యం కొనుగోలు ఇప్పటి వరకు 2,65,639.880 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ,54,885 మంది రైతుల నుండి కొనుగోలు చేసి 38,402 మంది రైతుల అకౌంట్లో 423,52 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం,కొనుగోలు సంస్థలు,రైస్ మిల్లర్లు, రవాణా విభాగాలు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకు పోకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తూ, లోడింగ్–అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అవసరమైన టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైతే అదనపు కేటాయింపులు కూడా చేపడుతున్నామని తెలిపారు. ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించడం, లారీలు.ఇతర రవాణా వాహనాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచడం, రైతులకు తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పార దర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, 24 గంటల పాటు అధికారులు అందుబాటులో ఉంటూ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తున్నామని, జిల్లా యంత్రాంగం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహిస్తున్నదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# అంబేద్కర్ భవనానికి నిధులు కేటాయించాలి

- **ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి అంబేద్కర్ యువజన సంఘం వినతి**

**గుమ్మడిదల, మే 26 (సిరి న్యూస్):**



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన అంబేద్కర్ యువజన సంఘం భవన నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కోరారు. ఈ మేరకు సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించారు. అంబేద్కర్ కాలనీలో యువజన సంఘం భవన నిర్మాణం ప్రారంభమైనప్పటికీ నిధుల కొరత కారణంగా మధ్యలోనే నిలిచిపోయిందని వివరించారు. భవనం అసంపూర్తిగా ఉండటంతో కాలనీ ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అంబేద్కర్ భవనం పూర్తయితే కాలనీ ప్రజలకు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు, యువజన కార్యకలాపాలు నిర్వహించేందుకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతకు అవగాహన కార్యక్రమాలు, విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలకు ఈ భవనం కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి ప్రత్యేక నిధులు మంజూరు చేసి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. కాలనీలో సామాజిక అభివృద్ధికి అంబేద్కర్ భవనం ఎంతో అవసరమని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు తుడుం రవి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పాజీపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గ

**కొల్చారం, మే 26,(సిరి న్యూస్)**

కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామంలోని ముదిరాజ్ సంఘ సభ్యులు, పెద్దలు, యువత, ప్రముఖుల సమక్షంలో జరిగిన సమావేశంలో సంఘ భవిష్యత్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, సామాజిక ఐక్యత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఏకగ్రీవ నిర్ణయంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. సంఘ అధ్యక్షులుగా చింతల భాగయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా కన్నెబోయిన నర్సింహులు ముదిరాజ్, క్యాషియర్‌గా కన్నెబోయిన వేణు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా చింతల చంద్రశేఖర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సంఘ అధ్యక్షుడు చింతల భాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ, సంఘ సభ్యులందరి సహకారంతో ముదిరాజ్ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, యువతకు ప్రోత్సాహం, విద్యా మరియు సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు.ఉపాధ్యక్షుడు కన్నెబోయిన నర్సింహులు ముదిరాజ్ మాట్లాడుతూ సంఘ సభ్యులందరూ ఐక్యంగా ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు తీసుకెళ్తామని సంఘ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, సభ్యుల మధ్య సమన్వయం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని సంఘ ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత పాటిస్తూ సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపడతాం

- **అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తాం**
- **ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**గుమ్మడిదల, మే 26 (సిరి న్యూస్):**



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పఠాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అన్నారం, దోమడుగు, బొంతపల్లి, గుమ్మడిదల, వీరన్నగూడెం వార్డులకు 15 కోట్లు మంజూరి కాగా రూ.6.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, వీధిదీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను దశల వారీగా చేపడుతున్నామని తెలిపారు. పరిశ్రమల సహకారంతో గుమ్మడిదల మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులతో పాటు పేదలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయితే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, ప్రభుత్వం ప్రతి రూపాయిని ప్రజల సంక్షేమం కోసమే ఖర్చు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య, మున్సిపల్ కమిషనర్ దశరథ్, వార్డు కౌన్సిలర్లు పద్మ, ఆకుల మాధవి, వరలక్ష్మి, సోనీ, విజయలక్ష్మి, గోకర్ నిర్మల, తుపాకుల రాధిక, చప్పటి పద్మ, నరేందర్ రెడ్డి, చూర్ణం చక్రపాణి, కిషన్, కుమార్ గౌడ్, రాజశేఖర్, సంజీవరెడ్డి, రమేష్, మురళి, కోఆప్షన్ సభ్యులు విజయభాస్కర్ రెడ్డి నాయకులు గోవర్ధన్ రెడ్డి, కృష్ణ, శేఖర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి






- **డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్**

**మెదక్ మే,26(సిరిన్యూస్)**

బాల్య వివాహాల రహిత జిల్లా గా మెదక్ ను తీర్చి దిద్దాలని డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ పేర్కొన్నారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంలో మెదక్ జిల్లాలను కలెక్టర్ కార్యాలయం నందు మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'బాల్య వివాహం బతుకు ఆగమని' నినాదంతో బాల్య వివాహాలపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యూనిసెఫ్ ప్రతినిధి డేవిడ్ రాజు బాల్యవివాల గురించి వాటి నివారించడంలో బాల్య వివాహ నిరోధక అధికారుల పాత్ర గురించి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా విచ్చేసిన డి ఆర్ ఓ అంబదాస్ రాజేశ్వర్, డిఆర్డిఏ పీడీ శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ శ్రీరామ్,డిపిఒ, యాదయ్య, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ విచ్చేసి మెదక్ జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని పిలుపునిచ్చారు.ఇంచార్జి జిల్లా సంక్షేమ అధికారి స్వరూప రాథోడ్ మాట్లాడుతూ.. బాల్య వివహాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత వహించాలని , మెదక్ జిల్లాని బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని , ఒకవేళ బాల్య వివాహాలు జరిగితే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మెడికల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్లు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎం,ఐసిపిఎస్ సిబ్బంది, సిహెచ్ఎల్ సిబ్బంది,హబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై చర్యలు నిలిపివేయాలి.

- **ముందు వడ్లు కొనండి అని చెప్పినందుకు రిమూవల్ లెటరా.?**
- **మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మదేవేందర్ రెడ్డి.**

**మెదక్ మే,26(సిరిన్యూస్)**

పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపడుతున్న మంత్రి, ఎమ్మెల్యేలకు ముందు రైతుల వడ్లు కొనుగోలు చేయాలని సూచించినందుకు ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై చర్యలు తీసుకోవడం అన్యాయమని మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి విమర్శించారు.కార్మికులకు ప్రజల పక్షాన మాట్లాడే హక్కు ఉందనే విషయాన్ని గుర్తించకుండా అధికారులు మూర్ఖంగా వ్యవహరించడం బాధాకరమని పేర్కొన్నారు.పెరిగిన పెట్రోల్,డీజిల్ ధరలపై జగిత్యాలలో నిరసన చేపడుతున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు "ముందు వడ్లు కొనండి" అని చెప్పినందుకు జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్ డ్రైవర్ అశోక్‌కు డ్యూటీకి రావద్దంటూ రిమూవల్ లెటర్ ఇవ్వడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.డ్రైవర్ అశోక్ తాను ఏ రాజకీయ పార్టీని లేదా నాయకుడిని విమర్శించలేదని, రైతుల సమస్యల గురించి మాత్రమే మాట్లాడానని స్పష్టం చేసినప్పటికీ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రిమూవల్ లెటర్ జారీ చేయడం కార్మిక హక్కుల ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలపై స్పందించడం ప్రతి ఉద్యోగి కనీస బాధ్యత అని పేర్కొన్నారు. రైతుల తరపున మాట్లాడిన డ్రైవర్ అశోక్‌ను అభినందిస్తున్నామని తెలిపారు. వెంటనే డ్రైవర్ అశోక్‌పై తీసుకున్న చర్యలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి, ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేశారు.



# ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు.

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ మే,26(సిరిన్యూస్)**

జిల్లాలో అర్హులైన వారికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్ నుంచి గూగుల్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు అయినా టూవీలర్, త్రీ వీలర్, సోలార్ పంప్ సెట్, వివిధ పథకాలకు నిజమైన అర్హులను గుర్తించాలన్నారు.గతంలో జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 1600 మంది దరఖాస్తు చేసుకున్నారని, మెదక్ జిల్లా లక్ష్యం 247 గా ఉందని ,వారిలో అత్యంత పారదర్శకంగా రుణాలు మంజూరు చేసేలా అధికారులు ప్రత్యేక ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు. అర్హత గల నిజమైన లబ్ధిదారులకు మాత్రమే కార్పొరేషన్ సబ్సిడీ రుణాల అందించాలని అధికారులకు సూచించారు. మే 31వ తేదీ వరకు అన్ని దరఖాస్తుల స్క్రూటీని పూర్తి చేసి ఆన్లైన్ ద్వారా, ఆఫ్లైన్ ద్వారా లబ్ధిదారుల వివరాలను ఉన్నతాధికారులకు పంపించాలని ఆదేశించారు.ఈ గూగుల్ మీట్ లో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎంపీడీవోలు , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి!

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కి వినతిపత్రం అందజేత.!!**

**శివంపేట మే 26 ( సిరి న్యూస్ )**



శివంపేట మండలంలోని వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కి వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా శివంపేట మండలంలో పెద్ద గొట్టిముక్ల, గోమారం, బిజిలిపూర్ సికింద్రాపూర్, చేన్నాపూర్, మనోరబాద్, మేడ్చల్ మీదుగా సికింద్రాబాద్ వరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కి వినతి పత్రం అందజేయడంతో పాటు విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ అన్నారు.

# చిన్నారి అన్వికను ఆదుకోండి

**తీవ్రమైన కాలేయ వ్యాధితో బాధపడుతున్న పసిపాప**

**వైద్య చికిత్సకు దాతల సహాయం కొరకు ఎదురు చూపు.**

**మెదక్ మే,26(సిరిన్యూస్)**



మెదక్ జిల్లా ఎల్దుర్తి మండలం రామాయపల్లి గ్రామానికి చెందిన జిన్న అనిల్ కుమార్,శ్రీలత దంపతుల రెండేళ్ల నాలుగు నెలల చిన్నారి జిన్నా అన్విక గత మూడు నెలలుగా తీవ్రమైన కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. చిన్నారిని హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్ కు తీసుకెళ్లగా, వైద్యులు పూర్తి చికిత్స కోసం సుమారు రూ.30 లక్షలు ఖర్చవుతుందని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు పేస్ హాస్పిటల్ ను సంప్రదించగా అక్కడ కూడా చికిత్స కోసం సుమారు రూ.25 లక్షలు అవసరమని వైద్యులు సూచించారు.రైతు కుటుంబానికి చెందిన చిన్నారి తల్లిదండ్రులు అంత భారీ మొత్తాన్ని భరించే స్తోమత లేక తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఈ నేపథ్యంలో వారు దాతల సహాయం కోసం సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డా. ధనవత్ శివను సంప్రదించారు.చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు దాతలను సంప్రదిస్తూ సహాయం అందించేందుకు ఫౌండేషన్ తరపున ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని తెలిపారు.ఎవరైనా సహాయం చేయాలనుకునే దాతలు పూర్తి వివరాల కోసం చిన్నారి తల్లి జిన్నా శ్రీలతను 9542756084 కు సంప్రదించలని కోరుతున్నారు.

# హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన భూపాల్ రెడ్డి

**రామచంద్రపురం, మే 26, (సిరి న్యూస్):**



అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన మాజీ మంత్రి, అసెంబ్లీ ఉపనేత హరీష్ రావును తెలంగాణ మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటన అనంతరం తిరిగి వచ్చిన హరీష్ రావుకు భూపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ భేటీలో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చ జరిగినట్లు తెలిసింది. అలాగే పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపైనా వారు అభిప్రాయాలు పంచుకున్నారు

# వందేళ్లు బతికే సీక్రెట్ ఈ దేశస్తులకే తెలుసు..!



మనిషి ఆయువు వందేళ్లంటారు. ఒకప్పుడు మన పూర్వికులు ఆయుష్షులో 'సెంచురీ'లు కొట్టేసేవారని మన పెద్దలు అప్పడప్పుడు చెబుతూ ఉంటారు. కానీ, ప్రస్తుతం ఉన్న జీవన విధానంలో మార్పుల కారణంగా సరాసరి ఆయుష్షు 70 ఏళ్లు మించడం లేదు. లైఫ్‌స్టైల్, రోగాలు, దురాలవాట్లతో చాలా మంది చిన్న వయస్సులోనే జీవితాన్ని ముగిస్తున్నారు. హార్ట్ స్ట్రోక్ మరణాలు ఎక్కువవుతున్నాయి. ఉన్నట్టుండే మనుషులు కుప్పకూలుతున్నారు. ఎవరు ఎప్పుడు ఎక్కడ ఎలా పోతారో ఎవరికీ అర్థం కావడం లేదు. వీటన్నిటి నడుమ ప్రశాంతంగా ఓ అరవై ఏళ్లు బ్రతకడం కూడా కష్టమవుతోంది. మరి ఎక్కడైనా 80 ఏళ్లకు పైనే జీవించే వారు ఉన్నారా..? అంటే అందరూ ఈ దేశాలవైపే చూస్తున్నారు. మరి ఆ దేశాలు ఏమిటో తెలుసుకుందాం.



ముందుగా దక్షిణ కొరియానే చెప్పుకోవాలి. ఎందుకంటే ఇక్కడ సగటు ఆయుర్ధాయం 90పైమాటే అంటా. ప్రపంచంలో 90ఏళ్లు సగటు ఉన్న తొలి దేశంగా దక్షిణ కొరియా రికార్డు సృష్టించింది. ఈ దేశం బలమైన ఆర్థిక వ్యవస్థను కలిగి ఆదర్శంగా నిలుస్తోంది. పాశ్చాత్య దేశాలతో పోలిస్తే ఇక్కడి ప్రజలకు తక్కువ రక్త పోటు, మెరుగైన ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు ఉన్నాయి. కొరియన్లు ఎక్కువగా పులియబెట్టిన ఆహారాన్ని డైట్ గా తీసుకుంటారు. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, క్యాన్సర్ ను నివారిస్తూ రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. వీరు బౌద్ధ మతాన్ని ఆచరిస్తారు. దీనివల్ల వీరు ఒత్తిడి ఆందోళన దూరంగా ఉంటారు.

## స్పెయిన్

స్పెయిన్ లో సగటు ఆయుర్ధాయం 82.8 సంవత్సరాలు. స్పెయిన్ కూడా జపాన్ మాదిరిగానే ఉంటుంది. స్పానిష్ ప్రజల అధిక ఆయుర్ధాయానికి కారణం వారి మెడిటేరియన్ డైట్. ఆలివ్ ఆయిల్ - కూరగాయలు - వైన్ వంటివి గుండెకు మేలు చేకూరుస్తాయి. అరగంట భోజన విరామానికి బదులుగా 2నుంచి 3గంటల విరామం తీసుకుంటారు. వీరంతా వాహనాలను వినియోగించడం కంటే నడకకే ప్రాధాన్యమిస్తారు.



## జపాన్

జపానీయులు ఎక్కువ కాలం జీవిస్తారనే చాలా మందికి తెలుసు. వీరి సగటు ఆయుర్ధాయం 83సంవత్సరాలు. జపాన్ ను అమర వీరుల భూమిగా పిలుస్తారు. జపాన్ ప్రజలు అత్యున్నత నాణ్యమైన జీవనాన్ని కలిగి ఉంటారు. వీరు తీపి బంగాళదుంపలు, చేపలు, రిచ్ డైట్ తీసుకుంటారు. జపాన్లో ప్రాచీనం నాటి సంస్కృతులు పాటిస్తూ ప్రాచీన ఆహారాన్ని తీసుకుంటుండడం వారి ఆయుర్ధాయం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.



## స్విట్జర్లాండ్


స్విట్జర్లాండ్ లో ప్రజల సగటు ఆయుర్ధాయం 81 సంవత్సరాలు. స్విట్జర్లాండ్ ఐరోపాలోని సంపన్న దేశాలలో ఒకటి. ఆరోగ్య సంరక్షణ బలమైన వ్యక్తిగత భద్రత ప్రజా శ్రేయస్సు వంటివి ప్రజలు ఎక్కువ కాలం జీవించేందుకు దోహదపడుతున్నాయి. చీజ్, డైరీ ఉత్పత్తులను తీసుకుంటారు. స్విట్జర్లాండ్ వృత్తి ఆధారిత దేశం. ఇక్కడి ప్రజలు వీకెండ్స్ లో ప్రయాణాలను ఎంజాయ్ చేస్తూ గడుపుతుంటారు.






# శ్వాస తీసుకోకుండా బతికే జీవి ఇదే!

ప్రపంచంలో చాలా వింత జీవులు ఉన్నాయి. ఇవి వాటి ప్రత్యేకతలకు ప్రపంచమంతటా ప్రసిద్ధి చెందాయి. భూమ్మీద బతకడానికి ప్రతి జంతువు ఆక్సిజన్ పీల్చుకోవాల్సిందేనని చిన్నప్పటి నుంచి చదువుకుంటూనే ఉన్నాం. అది నీటిలో కరిగిన ఆక్సిజన్ అయినా కావొచ్చు, లేదా గాలిలో వాయువు రూపంలోనైనా కావొచ్చు. కానీ కొత్తగా ఆక్సిజన్ పీల్చుకోకుండా బతుకుతున్న ఓ చిన్న జంతువును ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ యూనివర్సిటీ పరిశోధకులు కనిపెట్టారు.



ప్రపంచంలో చాలా వింత జీవులు ఉన్నాయి. ఇవి వాటి ప్రత్యేకతలకు ప్రపంచమంతటా ప్రసిద్ధి చెందాయి. భూమ్మీద బతకడానికి ప్రతి జంతువు ఆక్సిజన్ పీల్చుకోవాల్సిందేనని చిన్నప్పటి నుంచి చదువుకుంటూనే ఉన్నాం. అది నీటిలో కరిగిన ఆక్సిజన్ అయినా కావొచ్చు, లేదా గాలిలో వాయువు రూపంలోనైనా కావొచ్చు. కానీ కొత్తగా ఆక్సిజన్ పీల్చుకోకుండా బతుకుతున్న ఓ చిన్న జంతువును ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ యూనివర్సిటీ పరిశోధకులు కనిపెట్టారు.

హెన్నెగువా సాల్మినికోలా అని పిలిచే ఈ జీవి శరీరం కేవలం పది కణాలతో నిర్మితమై ఉంటుంది. ఇది ఆక్సిజన్ లేకుండా జీవించగలదు. ప్రపంచంలో ఇదే దీని ప్రత్యేక లక్షణం. ఉన్న ప్రపంచంలో ఇలా జీవించే మొదటి జీవి. జెల్లీ ఫిష్ లాగా కనిపించే ఈ బహుళ సెల్యులార్ పరాన్నజీవికి మైటోకాన్డ్రియల్ జన్యువు లేదు. శాస్త్రవేత్తల చెప్పినదాని ప్రకారం ఈ జీవి తన చుట్టూ ఉండే చేపల నుండి శక్తిని పొందుతుంది. కానీ ఈ సమయంలో అది వారికి ఏ విధంగానూ హాని కలిగించదు. మరో ప్రత్యేక విషయం ఏమిటంటే చేపలు కూడా ఈ పరాన్నజీవికి హాని కలిగించవు. ఈ పరాన్నజీవులు సాల్మన్ చేపల గుంపులో కనిపిస్తాయి. తన చుట్టూ చేపలు సజీవంగా ఉన్నంత కాలం అవి జీవిస్తూ ఉంటాయి.



పరిశోధన సమయంలో శాస్త్రవేత్తలు మైక్రోస్కోప్ తో ఈ జీవిని గమనించినప్పుడు, వారికి అందులో మైటోకాన్డ్రియల్ డీఎన్ఏ కనిపించలేదు. దీని తర్వాత ఇది ప్రపంచంలోనే మొదటి జీవి అని స్పష్టమైంది. ఈ జీవి మానవులకు లేదా ఇతర జీవులకు అస్సలు హాని కలిగించదు. అయినప్పటికీ, ఆక్సిజన్ లేకుండా జీవించగలిగే అటువంటి జీవి భూమిపై ఎలా ఉద్భవించిందో ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. ఈ పరాన్నజీవి మరొక లక్షణం ఏమిటంటే ఇది స్వచ్ఛమైన నీటితోపాటు ఉప్పు నీటిలో కూడా జీవించగలదు. అందుకే దీనిని మైక్సోజోవాన్ అంటారు.



## చరణ్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్.. 'పెద్ది' నుంచి రెండో ట్రైలర్ ?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లేటెస్ట్ గా చేసిన సినిమా పెద్ది. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు దర్శకత్వంలో ఈ సినిమా వస్తోంది. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్న ఈ మూవీలో రామ్ చరణ్ హీరోగా చేస్తుండగా, హీరోయిన్ గా జాన్వీ కపూర్ మెరువనున్నారు. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్.. గౌరనాయుడు అనే రోల్ చేస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీత స్వరాలు అందిస్తుండగా... వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్, మైత్రి మూవీ మేకర్స్ ఆధ్వర్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.

అదే జూన్ 4వ తేదీన ఈ సినిమా రిలీజ్ కానుండగా ఇప్పటికే ట్రైలర్ లాంచ్ చేశారు. దీంతో సినిమాపై హైప్ అమాంతం పెరిగింది. అయితే సినిమా రిలీజ్ కు మరో వారం రోజుల సమయం ఉన్న నేపథ్యంలో.. జనాలకు మరింత దగ్గరగా పెద్ది సినిమాను తీసుకువెళ్లేందుకు చిత్ర బృందం ప్లానింగ్ చేస్తోంది. ఇందులో భాగంగానే రెండో ట్రైలర్ కూడా రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతున్నారట. దీనిపై త్వరలోనే ప్రకటన కూడా రానున్నట్లు టాక్ నడుస్తోంది.

## 'రామాయణ' లోకి మరాఠీ నటుడి ఎంట్రీ..



ఇండియన్ సినీ హిస్టరీలోనే ఎన్నడూ లేనంత అత్యంత భారీ బడ్జెట్‌తో, విజువల్ వండర్‌గా తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ ఇండియన్ పీరియాడిక్ మైథలాజికల్ ఫిల్మ్ 'రామాయణ'. దర్శకుడు నితీష్ తివారీ ఈ ఇతిహాస గాథను వెండితెరపై ఒక అద్భుతంగా ఆవిష్కరిస్తున్నారు. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న.. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా.. నేచురల్ బ్యూటీ సాయి పల్లవి సీత పాత్రలో నటిస్తోంది. రాకింగ్ స్టార్ యష్ రావణాసురుడిగా చేస్తున్నారు.యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ హనుమంతుడిగా.. కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో, టాలెంటెడ్ యాక్టర్ రవి దూబే లక్ష్మణుడుగా కనిపించనున్నారు. తాజాగా, మరాఠీ నటుడు ఆదినాథ్ కోఠారే ఇందులో భరతుడిగా నటిస్తున్నారు. మరాఠీ, హిందీ భాషల్లో నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆదినాథ్ కోఠారే ఇప్పుడు భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'రామాయణ' చిత్రంలో భాగం అయ్యారు.

ఈ విషయాన్ని ఆదినాథ్ కోఠారే వెల్లడిస్తూ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై ఆదినాథ్ స్పందిస్తూ.. "భారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన సినిమాలో నటించే అవకాశం రావడం నా అదృష్టం. చుట్టూ వినిపించే అనవసరపు మాటలను నేను అస్సలు పట్టించుకోను. మన చేతిలో మంచి స్క్రిప్ట్ ఉన్నప్పుడు మరేదీ ముఖ్యం కాదు. రణబీర్ కపూర్ చాలా కష్టపడే, నిజాయితీ గల నటుడు. ఆయనతో కలిసి పనిచేయడం ఒక గొప్ప అనుభూతి" అని చెప్పారు. 'రామాయణం' సినిమాతో ఇండియన్ సినిమా నెక్స్ట్ లెవెల్‌కు వెళ్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇక రెండు భాగాల్లో రాబోతున్న ఈ చిత్రం మొదటి పార్ట్ వచ్చే ఈ ఏడాది దీపావళికి, రెండవ భాగం వచ్చే ఏడాది దీపావళి కానుకగా విడుదల కానున్నాయి. ఈ రెండు భాగాలపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# రిలీజ్ అయిన రెండేళ్లకు దేవర శాటిలైట్ రైట్స్ డీల్ క్లోజ్

మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ నటించిన హైవోల్టేజ్ యాక్షన్ విజువల్ వండర్ 'దేవర: పార్ట్ 1' శాటిలైట్ హక్కులకు సంబంధించిన సస్పెన్స్‌కు ఎట్టకేలకు తెరపడింది. థియేటర్లలో మరియు ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో సెన్సేషనల్ వ్యూయర్‌షిప్‌తో రికార్డులు సృష్టించిన ఈ చిత్రం.. ఇప్పుడు బుల్లితెరపై సందడి చేయడానికి సిద్ధమవుతోంది. టాలీవుడ్ ఇండస్ట్రీలో గత కొన్ని నెలలుగా ఆసక్తికరంగా మారిన 'దేవర' తెలుగు శాటిలైట్ రైట్స్ డీల్ క్లోజ్ అయింది.

తాజా సమాచారం ప్రకారం ప్రముఖ టెలివిజన్ నెట్‌వర్క్ ఈటీవీ 'దేవర' చిత్ర శాటిలైట్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. సాధారణంగా భారీ కమర్షియల్ మరియు యాక్షన్ ఓరియెంటెడ్ చిత్రాల కొనుగోలుకు కాస్త దూరంగా ఉండే ఈటీవీ ఈ పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ సినిమా కోసం భారీ డీల్ కుదుర్చుకోవడం ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. డిజిటల్ రైట్స్ కొనుగోలు చేసిన నెట్ ఫ్లిక్స్ రెండేళ్ల పాటు ఈ సినిమాకు సంబంధించి అన్ని రైట్స్ తమకే చెందుతాయని ఒప్పందం నిబంధనల వల్లే ఇప్పటివరకు ఈ సినిమా శాటిలైట్ బిజినెస్ ఆలస్యమైంది. కొరటాల శివ దర్శకత్వంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్, స్టార్ యాక్టర్ సైఫ్ అలీ ఖాన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ చిత్రానికి అనిరుధ్ రవిచంద్రన్ అందించిన మ్యూజిక్ మరియు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఎట్టకేలకు ఈటీవీ లాంటి భారీ నెట్‌వర్క్‌లో 'దేవర' టెలివిజన్ ప్రీమియర్‌కు రంగం సిద్ధం కావడంతో, బుల్లితెరపై తారక్ 'దేవర' తాండవం ఖాయమని, సరికొత్త టీఆర్పీ రికార్డులు నమోదు కావడం పక్కా అని అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## మంచు మనోజ్ మంచి మనసు.. అనాథాశ్రమాన్ని సందర్శించిన నటుడు

నటుడు మంచు మనోజ్ పెద్ద మనసు చాటుకున్నారు. అనాథాశ్రమం నిర్వాహకుల అభ్యర్థన మేరకు ఆశ్రమాన్ని సందర్శించారు. రంగారెడ్డి జిల్లా నాదర్‌గుల్‌లో 'మాతృదేవోభవ' అనాథాశ్రమాన్ని సందర్శించి ఆయన అక్కడ మతిస్థిమితం సరిగ్గా లేని ఒక వ్యక్తికి నిర్వాహకులతో కలిసి హెయిర్ కటింగ్ చేశారు. అనంతరం కొత్త దుస్తులు ఇచ్చారు. ఆశ్రమానికి అవసరమైన టేబుళ్లు, కుర్చీలను విరాళంగా అందజేశారు.

సమాజంలో ఎవరూ లేనివారికి అండగా నిలవడం గొప్ప విషయమని మనోజ్ (Manchu Manoj) అన్నారు. భవిష్యత్తులో కూడా ఈ ఆశ్రమానికి తనవంతు సహకారం ఎప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. రెండు నెలల క్రితమే 'మాతృదేవోభవ' అనాథాశ్రమం నిర్వాహకులు తనను సోషల్ మీడియాలో ట్యాగ్ చేస్తూ వీడియో పెట్టారని అది చూసి చలించి పోయినట్లు చెప్పారు. తాను రిహాబిలిటేషన్ సెంటర్ స్థాపించే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.

ఇక ఇటీవలే మనోజ్ తన భార్యతో కలిసి ఐక్య సంస్థను ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రజల గొంతుకగా ఉండేందుకు దీన్ని ప్రారంభించినట్లు చెప్పారు. దీని కార్యకలాపాల కోసం సొంత నిధులనే వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ ట్రస్ట్ (Manchu Manoj Trust) ద్వారా రక్తదానం, చిన్నారుల దత్తత.. సహా పలు సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు వెల్లడించారు.



## ప్రతిభావంతులైన నటీనటులతో కలిసి పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నా

భోజ్‌పురి స్టార్ నటి, సోషల్ మీడియా సెన్సేషన్ అక్షర సింగ్ 'వెల్‌కమ్ టు ది జంగిల్' చిత్రంతో బాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వనుంది. స్టార్ హీరో అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ కామెడీ ఫ్రాంచైజీలో సునీల్ శెట్టి, జాకీ ష్రాఫ్, రవీనా టాండన్, దిశా పటాని, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, అర్షద్ వార్సి, పరేష్ రావల్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అక్షయ్ కుమార్, రవీనా టాండన్ క్రేజి కాంబోలో ఈ సినిమాతో తిరిగి రావడం విశేషం. ఫిరోజ్ నడియాద్వాలా నిర్మించగా.. పక్క ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతుంది. అహ్మద్ ఖాన్ దర్శకత్వంలో రాబోతుండగా.. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మల్టీస్టారర్ సినిమా జూన్ 26న విడుదల కాబోతోంది.

ఈక్రమంలో.. ప్రమోషన్స్ జోరు పెంచిన మూవీ మేకర్స్ ఓ మాస్ సాంగ్‌ను విడుదల చేసి హైప్ క్రియేట్ చేశారు. ఇందులో అక్షయ్‌కి జోడీగా చేసిన అక్షర సింగ్ ఒక్క పాటతోనే సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తుందనడంలో అతిశయోక్తి లేదు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో భాగంగా అక్షర సింగ్ తన సంతోషాన్ని అందరితో పంచుకుంటూ, తన సొంత రాష్ట్రమైన బిహార్ ప్రజలపై ఉన్న ప్రేమను చాటుకున్నారు. "ఒక బిహారీగా నాకు బాలీవుడ్‌లో ఇంతటి గొప్ప వేదిక లభించడం చాలా గర్వంగా ఉంది. ముఖ్యంగా స్టార్ హీరో అక్షయ్ కుమార్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం రావడం నా అదృష్టం. ఈ సినిమాలో ఎంతోమంది ప్రతిభావంతులైన నటీనటులు ఉన్నారు, వారందరితో కలిసి పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఈ రోజు ఈ స్థితిలో ఉన్నానంటే దానికి కారణం నా బిహార్ ప్రజల ప్రేమ, వారి ఆశీస్సులే" అని అక్షర సింగ్ ఎమోషనల్ అయ్యారు.



## క్రేజీ కాంబో.. 'బాలన్ ది బాయ్' సినిమా కోసం అక్కినేని నాగార్జునతో చేతులు కలిపిన మేకర్స్

'మంజుమ్మెల్ బాయ్స్' అనే మలయాళ సినిమాతో ఇండియా వైడ్‌గా ఒక పెద్ద బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న టాలెంటెడ్ డైరెక్టర్ చిదంబరం దర్శకత్వంలో రాబోతున్న సరికొత్త సినిమా 'బాలన్ ది బాయ్'. కేవీఎన్ ప్రొడక్షన్స్ తెస్పియన్ ఫిలింస్ సంస్థలు సంయుక్తంగా ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. మనందరికీ బాగా కనెక్ట్ అయ్యే ఒక చక్కటి నేటివిటీ కథతో, అలాగే ప్రతి ఒక్కరి మనసును హత్తుకునే బలమైన సెంటిమెంట్, భావోద్వేగాలతో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ఈ క్రేజీ మూవీని వచ్చే నెల జూన్ 19, 2026 న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా చాలా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ డేట్ ఫిక్స్ చేశారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక బిగ్గెస్ట్ అప్‌డేట్ బయటకు వచ్చింది.

ఈ సినిమాకు సంబంధించిన రెండు తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్‌ను టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ, కింగ్ అక్కినేని నాగార్జునకు చెందిన 'అన్నపూర్ణ స్టూడియోస్' సొంతం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఒక ప్రత్యేకమైన పోస్ట్ పెట్టింది. "మా 'బాలన్ ది బాయ్' చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని థియేటర్లలో విడుదల చేయడం కోసం టాలీవుడ్ టాప్ డిస్ట్రిబ్యూషన్ అండ్ ప్రొడక్షన్ హౌస్ అయిన అన్నపూర్ణ స్టూడియోస్‌తో చేతులు కలపడం మాకు ఎంతో సంతోషాన్ని, గర్వాన్ని ఇస్తోంది. ఈ చిత్రం జూన్ 19, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది" అని మేకర్స్ ఆ పోస్ట్‌లో రాసుకొచ్చారు.




## రణ్‌వీర్ సింగ్‌పై బ్యాన్ కాదు.. FWICE చీఫ్ అడ్వైజర్ వివరణ

'డాన్ 3' (Don 3) సినిమా నుంచి వైదొలగడంతో ప్రముఖ నటుడు రణ్‌వీర్ సింగ్ (Ranveer Singh)పై చర్యలు తీసుకుంటున్నట్టు 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్' (ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) సోమవారం ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆయనపై మూడేళ్లపాటు బ్యాన్ విధించినట్టు వార్తలొచ్చిన నేపథ్యంలో.. ఎఫ్‌డబ్ల్యూఐసీఈ చీఫ్ అడ్వైజర్, ఫిల్మ్‌మేకర్ అశోక్ పండిట్ వివరణ ఇచ్చారు. అది అధికారిక బ్యాన్ కాదని స్పష్టం చేశారు. నటులపై నిషేధం విధించే అధికారం తమకు లేదని తెలిపారు. సమస్యకు పరిష్కారం లభించే వరకూ ఆయనతో కలిసి పనిచేయొద్దని ఎఫ్‌డబ్ల్యూఐసీఈ సభ్యులను ఆదేశించామన్నారు. కారణం ఏదైనా ఓ ప్రాజెక్టు నుంచి దర్శకుడు వైదొలిగినా, నటుడు వెళ్లిపోయినా నిర్మాతకే నష్టమన్న విషయాన్ని గుర్తుచేశారు.

బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత ఫర్హాన్ అక్తర్ తెరకెక్కించాలనుకున్న 'డాన్ 3' నుంచి వైదొలిగినట్లు ఇటీవల వార్తలొచ్చాయి. ఈ క్రమంలో.. రణ్‌వీర్ చర్చలకు సహకరించలేదని, నిర్మాతలు నష్టపోయిన రూ.45 కోట్ల ప్రీ ప్రొడక్షన్ నష్టపరిహారం విషయంలో నిర్మాణ సంస్థతో ఉన్న వివాదాన్ని పరిష్కరించుకునే వరకూ ఆయనతో కలిసి పని చేయవద్దని ఆదేశిస్తూ ఎఫ్‌డబ్ల్యూఐసీఈ ప్రకటన జారీ చేసింది.




## లేడీ ఓరియెంటెడ్ కథలో మమిత..

'ప్రేమలు' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయిన మలయాళ ముద్దుగుమ్మ మమిత బైజు, ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో వరుస అవకాశాలతో దూసుకుపోతోంది. ఆ తర్వాత ప్రదీప్ రంగనాథన్ సరసన 'డ్యూడ్' సినిమాలో నటించి మరో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది. తాజా సమాచారం ప్రకారం.. మమిత బైజు ఒక సరికొత్త లేడీ ఓరియెంటెడ్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఇందులో మమితకు జోడీగా అశ్వత్ మరిముత్తు నటిస్తున్నారట. ఇక ఈ మూవీ కోసం యువ దర్శకుడు, నటుడు ప్రదీప్ రంగనాథ్ నిర్మాతగా మారినట్లు టాక్. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ కూడా చెన్నైలో ప్రారంభం అయినట్లు తెలుస్తోంది. ప్రదీప్ రంగనాథ్ ప్రొడ్యూసర్‌గా మారడం భారీ రిస్క్ అని నెటిజన్లు అభిప్రాయ పడుతున్నారు.



The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.